


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 08-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 146 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కాంగ్రెస్ తీరువల్లే
# విభజన సమస్య



**మూడు రాష్ట్రాలు విభజించిన లేని సమస్య ఇప్పుడు కాంగ్రెస్ వల్లే వచ్చింది**

తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మేం మద్దతు పలికాం. వాజ్‌పేయి ప్రభుత్వం దీర్ఘదృష్టి కారణంగా మూడు రాష్ట్రాలు విభజించినా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. ఎవరి వాటాలు ఆయా రాష్ట్రాలకు ఇచ్చారు. కానీ ఆంధ్రప్రదేశ్ విషయంలో అలా జరగలేదు.

**అనైతికంగా రాష్ట్రాన్ని విభజించింది కాంగ్రెస్**

రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటు తలుపులు మూసివేసి విభజన బిల్లు ఆమోదింపజేసుకున్నారు. నామమాత్రం ప్రతిపక్షం, ప్రసార మాధ్యమాలపై నియంత్రణతో కాంగ్రెస్ ఇష్టారాజ్యంగా వ్యవహరించింది. తమ నిర్వాకాలు బయటకు రాకుండా కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిగా వ్యవహరించింది. అప్పుడు వారు చేసిన తప్పుల వల్లనే తరువాయి 2లో

- అనైతికంగా రాష్ట్రాన్ని విభజించింది కాంగ్రెస్
- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత వారికి లేదు
- పార్టీలు శాశ్వతం కాదు.. దేశమే శాశ్వతం
- దళిత ముఖ్యమంత్రిని అవమానించారు
- ప్రజల ఆత్మగౌరవం కోసమే ఎన్టీఆర్ 'దేశం' పార్టీ స్థాపించారు
- సమతుల అభివృద్ధిని సాధించాం
- లోక్‌సభలో ప్రధాని మోదీ
- నిరసనల మధ్యే కొనసాగిన మోదీ ప్రసంగం
- కొంతసేపటికి శాంతించిన టీడీపీ
- సభనుంచి వైకాపా వాకౌట్

దిల్లీ: వాజ్‌పేయి హయాంలో మూడు రాష్ట్రాలు విభజిస్తే ఎలాంటి వివాదాలు రాలేదని.. కాంగ్రెస్ పార్టీ ఒక్క రాష్ట్రాన్ని విభజిస్తే నాలుగేళ్లుగా విభజన సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ విభజించిన తీరు వల్లే ఇన్నేళ్లయినా సమస్యలు అలాగే ఉన్నాయన్నారు.

## ప్రజలకు కావలసింది ప్రసంగాలు కాదు



**విభజన హామీల అమలు కావాలి**
**ప్రధాని మోదీకి రాహుల్ కౌంటర్**

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. విభజన హామీల అమలును కోరుతూ వైఎస్‌ఆర్‌సీపీ ఎంపీల ఆందోళనల నడుమ రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తరువాయి 2లో

## ప్రధాని ప్రసంగంలో కొత్తదనమేదీ లేదు

**మీరేం చేశారో చెప్పండి**
**శివసేన ఎంపీ మనీషా కాయండే**



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం లోక్‌సభలో చేసిన ప్రసంగంపై మిత్రపక్షం శివసేన తనదైన శైలిలో స్పందించింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు గడిచినా మోదీ ఇంకా రియలైజ్ కాలేదని, ఆయన కళ్లుతెరవాల్సిన తరువాయి 2లో

## 'గాలి' లేని లోటును
# ఎవరూ భర్తీచేయలేరు

- ప్రజాభ్యున్నతకు పరితపించిన వ్యక్తి
- కుటుంబ సభ్యులకు ప్రముఖుల పరామర్శ
- ముద్దుకృష్ణమకు చంద్రబాబు నివాళి
- నేడు ముద్దుకృష్ణమ అంత్యక్రియలు





హైదరాబాద్ / చిత్తూరు: అనారోగ్యంతో మృతిచెందిన టీడీపీ సీనియర్ నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు భౌతికకాయం హైదరాబాద్ నుంచి స్వగ్రామం రామచంద్రాపురం మండలం వెంకట్రామపురంలోని ఆయన నివాసానికి చేరుకుంది. ముద్దుకృష్ణమ పార్థివదేహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ముద్దుకృష్ణమ లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని, నిరంతరం ప్రజల కోసం పరితపించారని చంద్రబాబు కొనియాడారు. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు గాలి భౌతికకాయానికి నివాళులర్పించారు. ముద్దుకృష్ణమ నాయుడ్ని కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున అభిమానులు, టీడీపీ శ్రేణులు తరలివస్తున్నారు.

**నేడు ముద్దుకృష్ణమ అంత్యక్రియలు**

అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ మంత్రి తెదేపా ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుకి తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు నివాళులర్పించారు. ముద్దుకృష్ణమ మృతి సమాచారం తెలుసుకున్న నేతలు బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, తెదేపా ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తెలంగాణ తెదేపా నేతలు ఎల్.రమణ, మోత్కుపల్లి నర్సింహులు, నామా నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ నేతలు జానారెడ్డి, రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, తరువాయి 2లో







# అమరావతిని మెడికల్ హబ్‌గా అభివృద్ధిచేస్తా



- అమ్మ అమృతానందమయ సేవలు భేష్
- రాజధాని ఒక బ్లూ అండ్ గ్రీన్ సిటీగా నిర్మిస్తాం
- అమృత విశ్వ విద్యాపీఠానికి సీఎం శంకుస్థాపన

అమరావతి: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని రానున్న కాలంలో మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు మెడికల్ టూరిజంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బుధవారం అమరావతి రాజధాని పరిధిలోని మంగళగిరి మండలం కురగల్లు వద్ద నిర్మించనున్న అమృత విశ్వ విద్యాపీఠానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వలాభాపేక్ష లేకుండా మంచి విలువలతో కూడిన సమాజ నిర్మాణాన్ని తయారు చేయడానికి అమృత విశ్వ విద్యాపీఠాన్ని తీ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 1987 నుండి అమ్మ అమృతానందమయ ట్రస్ట్ దేశ విదేశాలతో పలు సామాజిక కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా వున్నారన్నారు. అమ్మ అమృతానందమయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలోని పౌరులను మంచి సిటిజన్స్‌గా తయారు చేయడానికి అవకాశముంటుందని న్నారు. ఇప్పటికే మాతా అమృతానందమయ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, వైద్య కళాశాల ద్వారా విలువలతో కూడిన విద్యనందించడం జరుగుచున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమృతానందమయ వారి ప్రతినిధులను కోరారు. రానున్న అనతికాలంలో తరువాయి 2లో

## కోహ్లీ విజృంభణ - దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యం

వార్త 8లో..

## రాజధాని ప్రాంతంలో శరవేగంగా రహదారి పనులు

- నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి
- అమరావతికి మరో 30 సంస్థలు
- మునిసిపల్ మంత్రి నారాయణ



అమరావతి: అమరావతిలో మరో 30 సంస్థలు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ చెప్పారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న రహదారి పనులను మంత్రి బుధవారం పరిశీలించారు. రహదారులను తరువాయి 2లో

## బాబువి విలువల్లేని రాజకీయాలు

**మీడియా ముందుకు ఎందుకు రారు? బాబుకు తెలియకుండానే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారా?**

**నిప్పులు చెరిగిన ప్రతిపక్ష నేత.. హసనాపురంలో ముస్లింలతో వైఎస్ జగన్ ముఖాముఖి**



హసనాపురం: కేంద్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి ఐదు రోజుల వుతున్నా ఇప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీడియా ముందుకు రాలేదని, రోజూ గంటలు గంటలు మీడియాతో మాట్లాడి.. ప్రజలకు బోర్ కొట్టించే చంద్రబాబు ఇప్పుడెందుకు మీడియా ముందుకు రావడం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నించారు. బాబు మీడియా ముందుకు రాకుండా.. తన అనుకూల మీడియాతో లీకులు ఇప్పిస్తున్నాడని, బడ్జెట్‌పై చంద్రబాబు చిటపట లాడుతున్నారని ఆయన అనుకూల మీడియా ఊదరగొడుతోందని, బాబు తీరు ఆశ్చర్యం కలిగిస్తోందని వైఎస్ జగన్ అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం హసనాపురంలో వైఎస్ జగన్ ముస్లింలతో తరువాయి 2లో



# గీతం అడ్మిషన్ల సమాచారం

విశాఖపట్నంః గీతం విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్,ఎమ్ఆర్క్ 17ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో పూర్తి చేసిన ధరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేది లోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రియల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఏ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2018 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశానికి గాను జిఎస్ఐబి ఎంట్రన్స్ టెస్ట్ (జెట్) నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు. ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరెక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2018 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

# కోన చంద్రశేఖర్ హత్యకేసులో పట్టుబడ్డ నిందితులు

**- ప్లాన్ ప్రకారం హత్య చేసిన నిందితులు - సిఐ రామచంద్రరావు**

సబ్బవరం: ప్లాన్ ప్రకారం కోన చంద్రశేఖర్(25)ను హత్య చేశారని సిఐ రామచంద్రరావు తెలిపారు. మండలంలోని బొర్రమ్మగెడ్డ దగ్గర జనవరి 29న కోన చంద్రశేఖర్‌ను హత్య చేశారని అతని సోదరి మంగళగిరి ఉమ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా చంద్రశేఖర్ హత్యకేసును పలు కోనాల్లో దర్యాప్తు చేశామని సిఐ రామచంద్రరావు బుధవారం పోలీసుస్టేషన్‌లో విలేకర్లకు తెలిపారు. కోన చంద్రశేఖర్, నాగేంద్ర, శిలారపు కుమార్ వీరు ముగ్గురు 2013-14-15 సంవత్సరాల్లో పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల్లో పలు దొంగతనాల్లో కేసులు నమోదు అయ్యాయని, ఎక్కువ దొంగతనాల్లో ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం హైస్కూల్‌లో కంప్యూటర్ దొంగతనాలు చేశారని తెలిపారు. వీరు 2014లో జైలుకెళ్లి బెయిల్‌పై వచ్చారన్నారు. ఈ దొంగతనాలు వల్ల పెద్దలకు తెలిసి ఇంటినుంచి బైటికి పొమ్మన్నారు. కోన చంద్రశేఖర్, మహమ్మద్ ఆలింగర్‌ను దొంగతనాలు కేసులన్ని కొట్టించమని, డబ్బులు ఇవ్వమని బెదిరించాడు. ఒక్కసారి రూ.6000 ఇచ్చారని, పలుమార్లు అదనంగా డబ్బులివ్వమని బెదిరించాడు, జనవరి 29న శిలారపు కుమార్, మహమ్మద్ అలింగర్ చంద్రశేఖర్‌కు డబ్బులు ఇస్తామని ప్లాన్ చేసి సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు రమ్మన్నారు. అక్కడ నుంచి ఆటో ఏపి 31 టిసి 5900లో బయలుదేరి బీరు బాటిల్లు తీసుకుని బొర్రమ్మగెడ్డ వద్దకు అదేరోజు రాత్రి వెళ్లి తప్పతాగిన చంద్రశేఖర్‌ను శిలారపు కుమార్, మహమ్మద్ అలింగర్ రాడుతో తలపై బలంగా మోదారు. తలపై మోదిన వెంటనే చంద్రశేఖర్ పడిపోగా కత్తితో పీకను కోసి వేశారని తెలిపారు. మారణ ఆయుధాలను సూరెడ్డిపాలెం స్మశానం వాటిక దగ్గర సెల్, నరవ దగ్గర చెరువు వద్ద ఆటోను ఆయుధాలను వదిలేరని తెలిపారు. ఈ నిందితులను వేలుముద్రలు ఆధారంగా ఈ కేసును ఛేదించడమే సిఐ రామచంద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, అదనపు ఎస్ఐ నరసింహమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


హత్య చేసిన నిందితులను పట్టుకున్న సిఐ రామచంద్రరావు


హత్యకు ఉపయోగించిన ఆయుధాలు

# రొమ్ము కేన్సర్ పట్ల అపోహాలొద్దు : డా..రేఖ



అమలాపురం : స్థానిక ఎస్‌కెబిఆర్ కళాశాలలో బ్రెస్ట్ కేన్సర్ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని చిరంజీవ నర్సింగ్ హోమ్& ఎమర్జీ హస్పిటల్ వైద్య బృంధం, హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సమాజికవేత్త బిఎస్ రాధమ్మ ఆద్వర్యంలో సదస్సు ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమానికి ఎస్.కె.బి.ఆర్.కళాశాల ప్రిన్స్‌పాల్ వక్కలంక కృష్ణమోహన్ అధ్యతవహించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజెషన్ లెక్కల ప్రకారం ప్రతీ కుటుంబంలోనూ కేన్సర్ బారినపడినవారు ఉన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కేన్సర్‌కు భయపడనక్కరలేదని ధైర్యం చేసారు. ఈ సదస్సు విచ్చేసిన డా..రేఖ(కిమ్స్) మాట్లాడుతూ రొమ్ము కేన్సర్ పట్ల స్త్రీలు చాలా అపోహలకు లోనవుతున్నారని అన్నారు. రొమ్ముల్లో కనిపించే గడ్డలన్నీ కేన్సర్ కాదని తెలిపారు. రొమ్ముకేన్సర్ అనేది పెద్దవయస్సు వాళ్ళకే వస్తుందని అనుకోవద్దని, వంశపారపర్యంగా అందరికీ వచ్చేస్తుందన్న అపోహలు నమ్మవద్దన్నారు. రొమ్ముకేన్సర్ స్త్రీలకేకాదు పురుషులకు కూడావచ్చేఅవకాశం ఉందని రొమ్ము కణజం పురుషులకూ ఉంటుందని ఆమె తెలిపారు. డా...వాణి(కిమ్స్) మాట్లాడుతూ నేడు ఆధునికి సమాజంలో అందరూ జంక్ పుడ్సుకు అలవాటు పడ్డారని,ప్లాస్టిక్ వాడకం పెరగటం వలన కేన్సర్ దగ్గరవుతున్నారని అన్నారు. ఫార్మసిస్ట్ రాధమ్మ మాట్లాడుతూ బిడ్డకు పాలిస్తే రొమ్ము కేన్సర్ రాదని అనుకోవడం తప్పని గర్భనిరోదక మాత్రలు అధికంగా వాడటం వలన కేన్సర్ వస్తుందను కోవడం సరికాదని అన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న విద్యార్థినీలకు చర్చాగోష్ఠిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సహక బహుమతులను అందచేసారు. ఈకార్యక్రమంలో డా..బడేటి నాగేశ్వరరావు,డా..ఉమాకళ్యాణి, ఎస్‌కెబిఆర్ కళాశాల ఉమన్ ఎంపర్‌మెంట్ సెల్ నాగమణి, హెచ్‌వోడి బయోటెక్నాలజి త్సల్లా రామకృష్ణ, ఎన్‌సిసి ఆఫీసర్ శారద,తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సిద్దేశ్వరస్వామివారి ఆలయ వార్షికోత్సవం

అమలాపురం : అమలాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీసిద్దేశ్వరస్వామివారి ఆలయ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు కారుపర్తి తేజోశర్మ, పడవల గణపతి సమక్షంలో విశేష పూజాభిషేకాలు నిర్వహించారు. వాస్తుపూజ, హోమం తదితర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వైస్ ఎంపిపి శ్రీనివాసును పరామర్శించిన శాసన మండలి వైస్ ఛైర్మన్ "ఆర్.ఎస్."



ఆలమూరు : మండల పరిధిలోని సంధిపూడి గ్రామానికి చెందిన వైస్ ఎంపిపి గుత్తుల శ్రీనివాస్ తండ్రి మూలయ్య ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా బుధవారం శాసన మండలి వైస్ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు పిత్రువియోగంతో బాధపడుతున్న శ్రీనివాస్‌ను పరామర్శించి ఆయన తండ్రి మృతిపట్ల తీవ్ర సంతాపం తెలియజేసారు. వీరి వెంట బండారు సత్తిబాబు, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్లబాబు), ఆలమూరు సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, మాజీ జెడ్‌పిటిసి రామానుజుల శేషగిరిరావు, సలాది నాగేశ్వరరావు, యాళ్ళ నరసింహమూర్తి, సంధిపూడి వార్డు మెంబర్లు వాసా కాశీ, సిద్దిరెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర పరీక్షా శిబిరం

భీమునిపట్నం కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి జయంతి సందర్భంగా ఈ నెల 11 అనగా ఆదివారం స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద ఉదయం 9నుంచి1గంట వరకు ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించనున్నట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి పౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంలో విశాఖ సెవెన్ హిల్స్ ఆసుపత్రి ప్రముఖ నేత్ర వైద్యులు డా.అజయ్ శంకర్ కర్ చే పేదలకు నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కె.ఎస్.ఎస్.డి పౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ను భీమిలి ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలనీ ఆయన తెలిపారు.

మరిన్ని వివరాలకు 9849581826,8885385666ననంబర్లను సంప్రదించాలనీ ఆయన కోరారు.

# రొయ్యల చెరువుల పనులు ఆపాలని ధర్నా

భీమునిపట్నంః మండలం లోని చిప్పాడ,సీటీనగర్ లో రొయ్యల చెరువుల పనులు ఆపాలని సీటీనగర్ గ్రామస్థులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొయ్యల చెరువులు తవ్వడం వలన భూగర్భజలాలు కలుషితమవుతున్నాయని తవ్వకాలు ఆపాలని గతంలో విశాఖ కలెక్టర్ నుంచి ఆర్డర్ తెచ్చుకోవడం జరిగిందనీ అయితే అప్పట్లో తవ్వకాలు ఆపివేసారనీ అన్నారు.

ఇప్పటికే దివీస్ ప్యాక్టరీ వలన జలాలు కలుషితమయ్యాయని ఈ రొయ్యల చెరువు వలన మరింత కలుషితమవుతాయనీ తెలిపారు. కలుషిత జలాలు త్రాగడం వలన గ్రామంలో ప్రజలకు వ్యాధులు రావడమే కాకుండా చేతులు,కాళ్ళు చచ్చుబడిపోయి ఎలాంటి పనులు చేయకుండా మూలన పడుతున్నారనీ అన్నారు. ఇప్పటి కైనా ఈ పనులు ఆపక పోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఇంక ఈ ఆందోళనలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం

ఆలమూరు :- మండల పరిధి చెముడులంకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో బుడ్డిగ సోమాలమ్మ, బుడ్డిగ సూరమ్మలకు చెందిన తాటియాకుల యిల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులయ్యారు. సంఘటన తెలిసిన కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి రూ. 10వేలు నగదు వైకాపా తరపున 50 కేజీలు బియ్యం అందజేసారు.

మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్ తీరువల్లే విభజన సమస్య

ప్రతిపక్షంలో కూర్చున్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు. కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించలేదు. తమిళనాడు, పంజాబ్, కేరళ రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యాన్ని అణచివేసింది.

**దళిత ముఖ్యమంత్రిని అవమానించారు**

హైదరాబాద్‌లో ఏపీ దళిత ముఖ్యమంత్రిని రాజీవ్‌గాంధీ అవమానించారు. నీలం సంజీవరెడ్డి, అంజయ్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ చేసిన రాజకీయ అరాచకాలు అనేకం. అలాంటివారా ఆ రాష్ట్రం గురించి మాట్లాడేది. కర్ణాటక ఎన్నికలు లేకుంటే ఆంధ్రప్రదేశ్ విభజన గురించి మల్లికార్జున ఖర్గే మాట్లాడేవారా? అని మోదీ అన్నారు.

**ఎన్టీఆర్ పేరు ప్రస్తావించిన మోదీ**

ఈ ప్రసంగం మధ్యలో మోదీ.. ఎన్టీఆర్ పేరు ప్రస్తావించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. దీనికోసమే తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్ సినిమాలు వదిలి రాజకీయ ప్రవేశం చేశారని గుర్తుచేశారు.

**నేను చెప్పేది వినేందుకు ధైర్యం ఉండాలి..**

తాను చెప్పేది వినేందుకు ధైర్యం లేకనే కాంగ్రెస్ పార్టీ తన ప్రసంగాన్ని అడ్డుకుంటోందని మోదీ అన్నారు. పార్టీలు శాశ్వతం కాదు.. దేశమే శాశ్వతమన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో రోజుకు 11 కిలోమీటర్లు మేర రోడ్డు వేస్తే.. తమ హయాంలో రోజుకు 22కి.మీల మేర రహదారులు వేసినట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష నియోజకవర్గమా? మన నియోజకవర్గమా? అన్న భేదాన్ని తాము చూపించడం లేదని స్పష్టం చేశారు. ఖర్గే ఎంపీగా ఉన్న బీదర్‌లో వాజ్‌పేయి ప్రభుత్వం 1020 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ వేసిందని... ఖర్గే రైల్వేమంత్రిగా ఉండి ఏం చేశారో చెప్పాలని మోదీ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల మేరకు ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. యూపీఏ కంటే తమ ప్రభుత్వం వచ్చాకే అత్యధిక గ్రామాల్లో ఫైబర్‌నెట్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోదీ వస్తే ఆధార్‌కు మంగళం పాడతారని ప్రతిపక్షం ప్రచారం చేసింది. ఆధార్ వ్యవస్థను బలోపేతం చేసేసరికి ఇప్పుడు ఆధార్‌ను వద్దంటోందన్నారు. సమతుల అభివృద్ధిని ప్రతిపక్షం ఇన్నాళ్లు సాధించలేకపోయిందని.. తాము చేసి చూపించామన్నారు. ప్రతిపక్షం కళ్లు మూసుకుని ఉన్నందునే ఉపాధి కల్పన పెరిగినా చూడలేకపోతోందన్నారు. అవినీతి, దళారి వ్యవస్థకు మేం కళ్లెం వేశామని ప్రతిపక్షం బాధపడుతోందని ఎద్దేవా చేశారు. మా హయంలో అతి పొడవైన సొరంగం, అత్యంత వేగవంతమైన రైళ్లు, గ్యాస్ పైప్‌లైన్లు వచ్చాయి... కేరళ, బంగాల్, ఒడిశా, కర్ణాటకలో కోటి మందికి ఉపాధి కల్పించాం... కర్ణాటకలో ప్రభుత్వం ఎంతమందికి ఉపాధి కల్పించిందో కాంగ్రెస్ చెప్పాలని మోదీ డిమాండ్ చేశారు.

నిరసనల మధ్యే ప్రసంగం

మోదీ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ప్రసంగం మొదట్లో తెదేపా, వైకాపా ఎంపీలు కూడా నినాదాలు చేశారు. అయితే స్పీకర్ సుమిత్రా మహాజన్ మూడుసార్లు హెచ్చరించడంతో తెదేపా ఎంపీలు ఆందోళన విరమించి వారి స్థానాల్లో కూర్చున్నారు. వైకాపా సభ్యులు మాత్రం సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## 'గాలి' లేని లోటును ఎవరూ భర్తీచేయలేరు

ఎన్టీఆర్ కుమారులు హరికృష్ణ, రామకృష్ణ, సినీనటుడు చలపతిరావు, లక్ష్మీపార్వతి తదితరులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. ముద్దుకృష్ణమనాయుడు మృతిపట్ల సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంతాపం ప్రకటించారు.

నేడు ముద్దుకృష్ణమ అంత్యక్రియలు

అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమ నాయుడి భౌతిక కాయాన్ని ఆయన స్వస్థలం చిత్తూరు జిల్లా వెంకట్రామపురానికి తరలించారు. భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. పార్థివ దేహానికి పలువురు తెదేపా శ్రేణులు, అభిమానులు నివాళులర్పిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం వెంకట్రామపురంలో ముద్దుకృష్ణమ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.

## ప్రజలకు కావలసింది ప్రసంగాలు కాదు

తీర్మానంపై మోదీ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ చేసిన పాపాలే ఇప్పటికీ మనల్ని వెంటాడుతున్నాయని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రసంగం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రజలకు కావాల్సింది ప్రసంగాలు కాదు.. ఉద్యోగాలంటూ ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అడిగిన ఏ ప్రశ్నకూ ప్రధాని సమాధానం చెప్పలేదన్నారు. ప్రధాని మోదీ తన ప్రసంగంలో కొత్తగా చెప్పింది ఏమీ లేదన్నారు. రాఫెల్ డీల్ గురించి ఒక్కమాట కూడా మోదీ

ఎందుకు మాట్లాడలేదని ఈ సందర్భంగా రాహుల్ ప్రశ్నించారు. తమ పార్టీపై తీవ్ర విమర్శలు చేసిన ప్రధాని మోదీ తన ప్రసంగంలో ఉద్యోగాల గురించి ఒక్క విషయమూ చెప్పలేదని ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. ప్రధాని ప్రసంగంలో కొత్తదనమేమీ లేదని, అన్ని పాత విషయాలనే మోదీ ప్రస్తావించారని గుర్తుచేశారు. తమ భవిష్యత్తు గురించి తెలుసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని, కానీ మోదీ ప్రసంగంతో ఆ అవకాశం లేకుండా పోయిందని సోనియా అభిప్రాయపడ్డారు.

## ప్రధాని ప్రసంగంలో కొత్తదనమేదీ లేదు

సమయం ఆసన్నమైందని శివసేన ఎంపీ మనీషా కాయండే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగానే ప్రజలు మోదీని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. మీ నుంచి ప్రజలు సంక్షేమ పథకాలు కోరుకుంటున్నారు, కాంగ్రెస్ పార్టీపై విమర్శలు కాదని ఆమె అన్నారు. ప్రధాని మోదీ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. మోదీ మంచి మాటకారి. కానీ పార్లమెంట్‌లో ఆయన చేసిన ప్రసంగం అర్ధసత్యాలు, వక్రీకరణలతో సాగిందని కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి శశి థరూర్ అన్నారు.

## అమరావతిని మెడికల్ హబ్‌గా అభివృద్ధిచేస్తా

అమరావతి రాజధాని ప్రాంతంలో సుమారు 35 లక్షల మంది జనాభా జీవిస్తారని, దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత యిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 34 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని 9 నగరాలు, 27 టౌన్‌షిప్‌లుగా ఏర్పాటు కానున్నదని, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 1600 కిలో మీటర్ల మేర సైకిల్ రహదారులను ఏర్పాటు చేయడంతో పాటు ఎలక్ట్రికల్ సైకిళ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 14 వైద్య కళాశాలలు, ఆసుపత్రులు రానున్నాయన్నారు. రాజధాని నిర్మాణం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని, రాష్ట్ర విభజనతో వచ్చిన కష్టాన్ని ఒక అవకాశంగా మలుచుకుని, భారత దేశంలోనే మొదటి స్థానంలో వుండేలా అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని ఒక బ్లూ అండ్ గ్రీన్ సిటీగా నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మాతా అమృతానంద విద్యా పీఠం అద్యక్షుడు మరియు బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్ స్వామి అమృత స్వరూపానంద పురి మాట్లాడుతూ అమృత విద్యాపీఠం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.

తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావింపబడి అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, డాక్టర్ పి. నారాయణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, సిసిఎల్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, పిఆర్‌డిఎ కమిషనర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, శాసనమండలి సభ్యుడు ఎఎస్ రామకృష్ణ, వినుకొండ శాసనససభ్యుడు జి.వి.ఆంజనేయులు, కొచ్చి అమృత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ నాయర్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ సాంసంగన్ రామనాధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబువి విలువల్లేని రాజకీయాలు

ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో చంద్రబాబు పార్టీకి చెందిన ఎంపీలే మంత్రులుగా ఉన్నారని, వాళ్లంతా ఆమోదించిన తర్వాతే బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెడతారని వైఎస్ జగన్ గుర్తుచేశారు.

ఈ క్రమంలో నిజంగా చంద్రబాబుకు తెలియకుండానే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారా? అని నిలదీశారు. నిజానికి ఇది ఐదో కేంద్ర బడ్జెట్ అని, చంద్రబాబు పార్టీకి చెందిన కేంద్రమంత్రులు ఆమోదించిన తర్వాతే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని మరోసారి స్పష్టం చేశారు. తన తప్పులు, వైఫల్యాలకు కేంద్రం మీద నెపం నెట్టేందుకే బాబు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయంలోనూ చంద్రబాబు విశ్వసనీయత, విలువలేని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో మోదీ హవా ఎక్కువగా ఉన్నప్పుడు బాబు మైనారిటీలను విస్మరిస్తారని, అదే మోదీ హవా డౌన్ కాగానే.. ఆయనకు మైనారిటీలు గుర్తుకు వస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రత్యేక హోదా సంజీవిని అనీ, పదేళ్లు కాదు పదిహేనేళ్లు కావాలని పేర్కొన్న బాబు.. ఇప్పుడు హోదా ఏమైనా సంజీవినా అనీ రివర్స్ ప్రశ్నిస్తున్నారని గుర్తుచేశారు. ఈ చెడిపోయిన రాజకీయ వ్యవస్థలోకి విలువలు రావాల్సిన అవసరముందని, రాజకీయాల్లో నిజంగా మార్పు రావాల్సిన అవసరముందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలంటే సిన్సీయారిటీ, నిజాయితీ, విశ్వసనీయత ఉండాలని అన్నారు.

# దళిత తేజం-తెలుగుదేశం



విశాఖపట్నం: విశాఖజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పరిధిలో గల 15 నియోజకవర్గాలకు సంబంధించి దళిత తేజం-తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్సి సెల్ కమిటీ సభ్యులు సుమారు 500మందితో వర్క్‌షాపు విశాఖ అర్బన్ మరియు రూరల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు పుచ్చా విజయకుమార్, నేతల విజయకుమార్ అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనిత, అరకు శాసన సభ్యులు కిడారి సర్వేశ్వరరావు, అర్బర్ మరియు రూరల్ అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దా నాగజగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవనరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి వర్యులు మరియు ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు అకాల మరణం పట్ల సభలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వర్క్‌షాప్‌లో వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే నాకు దైవంతో సమానమని, ఈ రోజున నేను, నా తోటి శాసనసభ్యులు పదవులు అనుభవిస్తున్నామంటే ఆయన రచించిన రాజ్యాంగమే కారణమని తెలిపారు. పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశమే దళితుల పార్టీ అని, తెలుగుదేశం భాగస్వామిగా వున్న విపిసింగ్ ప్రభుత్వం అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్‌లో సెంట్రల్‌హాల్‌లో ఆవిష్కరించడం జరిగిందని ఆయన అన్నారు.



పాయకరావుపేట శాసనసభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ తెలుగుదేశమే దళితుల పార్టీ అని కె.ఆర్.నారాయణ్‌ని రాష్ట్రపతిని చేయడంలో చంద్రన్న కీలకపాత్ర పోషించారని, జియంసి బాలయోగిని లోక్‌సభ స్పీకర్ పదవి చేపట్టేలా కృషి చేశారని, మహేంద్రనాధ్‌కి ఆర్థికశాఖ ఇచ్చారని, కావలి ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్ పదవిలో నియమించారని, కాకి మాధవరావుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా చేసి దళితుల పార్టీగా ఘనత వహించినది తెలుగుదేశంపార్టీ అని అన్నారు. విశాఖ అర్బన్‌జిల్లా ఎస్‌సి.సెల్ అధ్యక్షులు పుచ్చా విజయకుమార్ మాట్లాడుతూ దళిత తేజం- తెలుగు దేశం, అంబేద్కర్ ఆశయం, చంద్రన్న ఆచరణ అనే నినాదంతో దళితుల ఐక్యతకు, దళితుల సంక్షేమానికి కృషి చేయాలనే ధృడ సంకల్పంతో నియోజకవర్గాలలో, జిల్లాలలో భారీ బహిరంగ సభలు నిర్వహించి తదుపరి ఏప్రిల్ 20వతేదీన నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం రోజున సుమారు లక్ష మందితో భారీ బహిరంగ సభ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ వర్క్‌షాప్‌లో జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శులు పసలపూడి జయరాజు, విలియమ్ కేరి, ఎస్‌సి.సెల్ నాయకులు శరత్‌చంద్ర, లక్షిపూజ, వీర్రాజు, పొడుగు కుమార్, నాగమల్లేశ్వరి, మోహనరావు, ఈతలపాక సుజాత, సత్యాడ అప్పారావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సిజిఆర్‌ఎఫ్

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్‌ఎఫ్) ఛైర్‌పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులలో నేరుగా పాల్గొని ఛైర్‌పర్సన్ సిజిఆర్‌ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని, అలాగే విశాఖపట్నం సీతమ్మధారలో సిజిఆర్‌ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు.

ఈ సదస్సులలో ఛైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతో పాటు సిజిఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు కె.బాలాజీ, టెక్నికల్ సభ్యులు పి.వి.రమణారావు, స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

# దుర్గాలమ్మ జాతరోత్సవానికి ఏర్పాట్లు పూర్తి





విశాఖపట్నం : పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ ఈఓ పీవీఏవీఎస్ భానురాజ, ధర్మకర్తల మండలి సభ్యులు మున్నం బాలాజీ, గంగాడ గోవిం దరావు, బుచ్చ అప్పలనాయుడు, తోటకూర గౌరి, తాటిపూడి చంద్రావతిలు తెలిపారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం, వార్షిక జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆలయాన్ని అధునాతన విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరిస్తున్నామని, ప్రతీరోజు సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం శ్రీ అమ్మవారు తమలా ర్చనతో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం శాఖాంబరి అలంకారం, శుక్రవారం పుష్పాలంకరణ, శనివారం గాజులతో సౌభాగ్యలక్ష్మి అలంకారం, ఆదివారం సాయంత్రం 4 గంటలకు దీపా లంకరణ ఉంటుంది. 12వ తేదీన సాయంత్రం 4 గంటలకు మేళతాళాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహం, తిరు వీధి ఊరేగింపు, తొలేళ్ల ఉత్సవం ఉంటుంది. మంగళవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి కుంకుమార్చనలు, దర్శనాలు, శూలాల పండగ, భక్తులు అగ్నిగుండం త్రొక్కుట, రాత్రి 12 గంటలకు శ్రీ అమ్మవారి నేత్రోత్సవం, తొలిపూజను వైభవంగా నిర్వహించనున్నారు. 14న శ్రీ అమ్మవారి జాతర మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహిస్తారు. ఉదయం 3 నుండి దర్శనాలు, భక్తులు ఘట్టాలతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. 20న మారువారం పండగ జరుగుతుంది. 108 రకాల వంటకాలతో అమ్మవారికి అష్టోత్తర శత పదార్థ నివేదన జరుగుతుంది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

అమ్మవారి తొలిపూజలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో 1116 రూపాయలు చెల్లించి తగు రశీదు పొందాలి. శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతరోత్సవాలు సందర్భంగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. బుధవారం శ్రీ అమ్మవారిని తమలపాకులతో అలంకరించారు.

## ఈ నెల 10న
## పెన్షన్ సాధన సమితి ధర్నాకు తరలిరావాలి



అచ్యుతాపురం: కంట్రిబ్యూటరీ పెన్సన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దుచేయాలని కోరుతూ పెన్సన్ సాదన సమితీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో బాగంగా ఈ నెల 10న విశాఖ నగర పాలక సంస్థ ఎదురుగా గాంధీ బొమ్మ వద్ద నిర్వహించనున్న మహా దర్నాకు ఉద్యోగ, ఉపాద్యాయులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఫ్యాప్టో జిల్లా కో-ఛైర్మెన్ జి.మధు పిలుపునిచ్చారు. బుదవారం మండల కేంద్రంలో దర్నాకు సంబందించిన గోడ పత్రికను ఆవిష్కరించారుషీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పింఛిన్ పథకాన్ని (సిపిఎస్) రద్దు చేసి పాత ఫించిన్ విదానాన్ని పునరుద్దరించే వరకూ పోరాడుతామన్నారు. ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలు నిర్దేషించిన మేరకు, కార్పొరేట్ సంస్థలకు నిధుల సమీకరణ కోసం ఈ నూతన ఫించిన్ పథకాన్ని తెచ్చారన్నారు. సిపిఎస్ అమలుకు ఫించిన్ నిధి నియంత్రన అభివృద్ధి సంస్థ ఏర్పాటుకు యుపిఎ, ఎన్‌డిఎ కూటములు కుమ్మక్కై చట్టాన్ని తీసుకొచ్చాయని విమర్శించారు. సుప్రీమ్ కోర్ట్ చెప్పినట్టు పెన్సన్ బిక్ష కాదు. ఉద్యోగుల హక్కుగా ప్రభుత్వాలు గుర్తించే వరకూ సమైక్య ఉద్యమాల్లో ఉపాద్యాయ, ఉద్యోగులు విరివిగా పాల్గొనాలని మధు కోరారు. గోడ పత్రికను ఆవిష్కరించిన వారిలో మొబీనా ఫాతిమా, మారిశెట్టి వెంకట ప్పారావు, ఎస్.నూకరాజు, కొల్లి రాజు, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, ఎమ్ సరళాదేవి, వి.మురళి, కె.చిరంజీవరావు, కె.మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ తరగతులు రద్దు

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు



ఆంధ్రాయూనివర్శిటీ : వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్ పిలుపు నేపథ్యంలో గురువారం వర్సిటీ, అనుబంధ కళాశాలల్లో తరగతులను రద్దుచేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఏయూ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం క్యాలపస్, అనుబంధ కళాశాల్లో తరగతులను రద్దు చేసామన్నారు. ఈ నెల 8వ తేదీన జరగా ల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ మార్పును గమనించాలన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం పరిధిలో నేడు నిర్వహించాల్సిన ఎంఫార్మశీ పరీక్షను వాయిదా వేసారు. 8వ తేదీన జరగాల్సిన ఎంఫార్మశీ మొదటి సెమిష్టర్ పరీక్షను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసారు. 14వ తేదీన ఉదయం 9.30 గంటల నుంచి పరీక్ష జరుగుతుంది.

# వైభవంగా నృసింహ హోమం



సింహాచలం : సింహాచల శ్రీవరహా లక్ష్మీ నృసింహస్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని సింహగిరిపై బుధవారం నృసింహ హోమాన్ని వైదికులు వైభవంగా నిర్వహిచారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపారు పవిత్ర గంగధార జలాలతో అభిషేకించారు. ప్రత్యేక ఆరాధనలు నిర్వహిం చారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులైన గోవిందరాజ స్వామిని చక్రపెరుమాళ్ళను వేరు వేరుగా కళ్యాణ మండపంలో ఆశీనులను గావించారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల నడుమ మహా పూర్ణాహుతి నిర్వహించారు. నృసింహ హోమంలో పాల్గొన్న భక్తులతో నృసింహ సహస్ర నియ మావళిని పఠింప జేయించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు.



**37వవార్డు పరిధిలో గల శ్రీనివాస్‌నగర్ జయభారత్ నగర్ గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగ 37వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు పనిచేస్తున్నారు. కొండవాలు ప్రాంతపు ప్రజలకు ముఖ్య సమస్య గా ఉన్న మెట్లు, రోడ్లు, కాలువలు పునఃనిర్మాణము కొరకు 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు గతంలో ఎమ్మెల్యే పెనుమత్స విష్ణు కుమార్ రాజు దృష్టికి మరియు జివియంసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లటం జరిగినది. అది బుధవారం మంజూరు జరిగినది. గంకల అప్పారావు ప్రజల తరుపున ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజుకి, జివియంసి అధికారులకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇందిరానగర్ - 1, 2 గ్రామ ప్రజల తమ సమస్యలను పరిష్కరించమని కోరగా ఆయా గ్రామాలకు వెళ్లి వారి సమస్యలను వ్రాతపూర్వకంగా తీసుకొని సమస్యల పరిష్కరించటానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉత్తరానియోజక వర్గ ఇన్‌చార్జి డా.సోమయాజులు, జన్మభూమి కమిటీ సభ్యులు రొంగలి మహేశ్వరరావు, సిరసపిల్లి సత్యనారాయణరాజు, వద్దే సత్యనారాయణ, గురు ఈశ్వరరావు, పళ్ళ నారాయణమ్మ, భూలోక, కోరిబిల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.**



**37వవార్డులో బుధవారం శ్రీనివాస్ నగర్ జై భారత్ నగర్ నడుమ కొండవాలు ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు గౌరవ శాసనసభ సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు చొరవతో ఎనిమిది లక్షల రూపాయలు నిధులు మంజూరై, డ్రైనేజి కాలువలు రిపేరు పనులకు శంకుస్థాపన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త డా.సురేష్ సోమయాజులుచే జరిగింది.**

## చోరీ కేసును ఛేదించిన సిఐ విద్యాసాగర్‌కు డీజీపీ ప్రశంసలు



అనకాపల్లి : అనకాపల్లిలో సంచలనం రేపిన కొత్తూరు (ఏపీజీవీపీ) ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చోరీ కేసులో నిందితులను త్వరిత గతిన పట్టు కున్నం దున, నగలు రికవరీ చేసినందున, సిఐ సంపత రావు విద్యా సాగర్‌ను, ఎస్ఐ సూర్య ప్రకాశరావును, సీఐడీ ఇన్స్ పెక్టర్ ఎం. కోటేశ్వర రావును అభినందిస్తూ డీజీపీ మాల కొండయ్య అమరావతిలో పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ చేతులు మీదుగా అవార్డు అందజేసారు. గత ఏడాది నవంబర్ ఆరున గ్రామీణ వికాస్ బ్యాంకు తాళం పగలుగొట్టిన దుండగులు 3,175 గ్రాములు వస్తువులను కాజేశారు. నవంబర్ పది తేదీ కల్లా నిందితులు ముగ్గురిని పట్టుకుని, వీరు కాజేసిన సొత్తును రికవరీ చేశారు. కేసును చేదించడంలో ప్రతిభను చూపిన అప్పటి అనకాపల్లి సిఐ విద్యాసాగర్, ఎస్ఐ సూర్యప్రకాశరావు, కోటేశ్వర రావులను డీజీపీ ప్రశంసలను, అవార్డును అందజేశారు.


**మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్**

కమాండర్ వర్క్సు ఇంజనీర్స్ (ఎయిర్‌ఫోర్సు, బోయినపల్లి-పోస్ట్, సికింద్రాబాద్-500 011 వారు ఎలక్ట్రానిక్ బిడ్లును ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం | పని పేరు | పని అంచనా ధర లక్షలలో మార్కెట్ విలువ ప్రకారం(రూ.లక్షలలో) | బిడ్డు ప్రచురణ తేది | బిడ్డు ముగింపు తేది |
|---|---|---|---|---|
| 1 | జిఇ(ఎఎఫ్) హాకీంపేట పరిధిలో సిఎడబ్ల్యూ వద్ద మరియు మడ్‌ఫోర్ట్ వద్ద ఎయిర్‌ఫోర్స్ అధికారుల నివాస వసతుల వద్ద నీటి సరఫరా కార్యచరణ, ఇన్‌స్టాలేషన్లు మరియు విద్యుత్ సరఫరా ఇన్‌స్టాలేషన్లకై సేవల ఔట్‌సోర్సింగు **(టెండరు ఐడి నెం. 2018-ఎంఇఎస్-172427-1** | **22.90** | 23 జనవరి 2018 | 16 ఫిబ్రవరి 2018 |

2) వివరాలు చూసుకొనుటకు వెబ్‌సైట్: www.eprocuremes. gov.in ను దర్శించండి.
3) టెండరు ఆహ్వాన ప్రకటన వివరాలు వెబ్‌సైట్: mes. gov.in ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో కూడా చూడవచ్చును.

**davp 10102/11/2370/1718**

# విజయభాను సంపాదకీయం

## ఖాప్ పంచాయితీ

నేటి ఆధునిక సమాజంలో మధ్యయుగాలనాటి ఖాప్ పంచాయతీలు కొనసాగటానికి పాలకుల వైఖరే కారణం. ఖాప్ పంచాయితీల వ్యవహారం ఎన్నికల్లో ఓట్లు రాల్చేదిగా మారిపోయింది. ఈ ఖాప్ పంచాయితీల తీర్పులకు వ్యతిరేకంగా ఏ పార్టీ, ఏ నేతా విస్పష్టమైన ప్రకటనలూ చేయటం లేదు. అమాయక జంటలను హతమార్చినా ఖండించడంలేదు. చివరికి ఆప్ పార్టీ కూడా దానిపై పెదవి విప్పలేదు. సామాజిక విలువలు, సంప్రదాయాల పరిరక్షణలో ఖాప్ పంచాయితీలు ఉపయోగకరమైన పాత్ర వహిస్తున్నాయని హరియానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చెప్పుకొస్తున్నారంటే పాలకుల విధానం అర్థం చేసుకోవచ్చు. వయోజనుల వివాహ హక్కు, ఖాప్ పంచాయితీల పేర యువతీయువకుల స్వేచ్ఛను హరించటం, పరువు హత్యలను నివారించటం గురించి సుప్రీంకోర్టు తాజా తీర్పు ఆహ్వానించదగిన ది. దయవంతి అనే యువతి విషయంలో ఆమె కుటుంబసభ్యులు సుప్రీంకోర్టులో వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్, పరువు హత్యలకు మూలమైన ఖాప్ పంచాయతీలపై శక్తి వాహిని వేసి న ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. వయోజనులకు వారి వివాహం విషయంలో పూర్తి స్వేచ్ఛ ఉన్నదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు బెంచి తేల్చిచెప్పింది. దయవంతిని గుజరాత్ నుంచి అపహరించారని, హరియానాలో జగదీశ్ అనే వ్యక్తి దగ్గర బల వంతంగా ఉంటున్నదని ఆమె కుటుంబసభ్యులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో న్యాయస్థానం దయవంతిని రప్పించి ఆమె వాదనలు విన్నది. దయవంతి తన ఇష్టానుసారమే జగదీశ్‌తో హరియానాలో ఉంటున్నానని తెలిపింది. దీంతో దయవంతి కుటుంబం చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. వారు వేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కొట్టివేస్తూ- నచ్చిన వ్యక్తిని వివాహమాడటంతోపాటు, ఇష్టమున్న చోట నివసించే స్వేచ్ఛ వయోజన మహిళకు ఉన్నదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అలాగే పరువుహత్యలను నివారించడంపై శక్తివాహిని వేసిన పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి- యువతీయువకుల పెళ్లి విషయంలో జోక్యం చేసుకునే హక్కు తల్లిదండ్రులకు, సమాజానికీ, ఖాప్ పంచాయితీలకు, వ్యక్తులకు, సమూహాలకు సైతం ఉండదని పేర్కొనటం హర్షణీయం. ఉత్తరభారతంలో ఒక సమాంతర వ్యవస్థను నడిపిస్తూ మధ్యయుగాల నాటి తీర్పులను అమలుచేస్తున్న ఖాప్ పంచాయితీల దాష్టీకాల గురించి ఎన్నో ఏండ్లుగా చర్చ జరుగుతున్నది. ఇన్నాళ్లకైనా భారత అత్యున్నత న్యాయస్థానం నుంచి ఖాప్ పంచాయితీల ఆగడాలకు కళ్లెంవేస్తూ విస్పష్టమైన తీర్పు వెలువడటం సంతోషం. ఖాప్ పంచాయతీలకు సుదీర్ఘ సామాజిక ఆధిపత్య చరిత్ర ఉన్నది. సుమారుగా ఏడో శతాబ్దం నుంచీ ఈ అరాచకం రాజ్యమేలిందని చరిత్ర చెబుతున్నది. కాలక్రమంలో సాంఘిక ఆర్థికపరిస్థితులు మారినా నాటి ఆధిపత్యవర్గాలు దాన్ని ఇంకా ఆచా ర, సంప్రదాయాల పేర కొనసాగిస్తున్నాయి. ఉత్తర భారతంలో సగోత్ర వివాహాలను అడ్డుకునే పేరిట గ్రామ పెద్దలు, కులపంచాయితీలు చేస్తున్న సమాంతర న్యాయవ్యవస్థను నడిపిస్తున్నాయి. చాలాచోట్ల పెండ్లి చేసుకున్న వారిని అన్నాచెల్లెళ్లలా మెలగాలం టూ హుకుం జారీ చేస్తున్నాయి. ఆ మాట వినకుం టే మరణ దండనలు విధిస్తున్నారు. జాట్ కులస్థు లు మెజార్టీగా, ఆధిపత్య వర్గంగా ఉన్న ప్రాంతాల్లో ఈ ఖాప్ పంచాయతీలు యథేచ్ఛగా నిర్వహిస్తున్నా యి. స్వగోత్ర వివాహాలు హిందూ సంప్రదాయం ప్రకారం నిషిద్ధమని చెబుతూ అలాంటి వాటినే నిరోధిస్తున్నామని ఖాప్ పెద్దలు చెబుతున్నా, వాటి లో ఎక్కువశాతం వర్గాధిపత్యం, కులాధిపత్యం రాజ్యమేలుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమ ఉత్తరప్రదేశ్, హరియానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రా ల్లో ఖాప్ పంచాయితీల పేర అనాగరిక తీర్పులు అమలవుతున్నాయి. సంఘ కట్టుబాట్లకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారన్న పేరుతో కులాంతర వివాహాలను, ముఖ్యంగా నిమ్న కులస్తులతో జరిగిన ప్రేమ వివాహాలను తప్పుపడుతూ మరణశిక్షలు విధించిన ఘటనలు ఉన్నాయి. పరువు హత్యల్లో సగోత్రం కేసులు మూడు శాతం మాత్రమే ఉండగా, 72 శాతం కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు ఒకశాతం ఉండటం ఖాప్ పంచాయితీల అసలుగుట్టును విప్పిచెబుతున్నాయి. ఇష్టమైతే పుస్తెలు, లేకుంటే కట్టెలు అన్న రీతిలో ఖాప్ పంచాయితీల వ్యవహారం కొనసాగుతున్నది. నేటి ఆధునిక సమాజంలో మధ్యయుగాలనాటి ఖాప్ పంచాయతీలు కొనసాగటానికి పాలకుల వైఖరే కారణం. ఖాప్ పంచాయితీల వ్యవహారం ఎన్నికల్లో ఓట్లు రాల్చేదిగా మారిపోయింది.

# బంద్ విజయవంతం చేయాలి

### ఉత్తరాంధ్ర చర్చవేదిక కన్వీనర్ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



అనకాపల్లి : విభజన హామీలు అమలుకు ఈ నెల8వ తేదీన నిర్వహించే రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర చర్చవేదిక కన్వీనర్ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేయాలని, ఎయిమ్స్‌ను విశాఖలో ఏర్పాటు చెయ్యాలని విశాఖలో హైకోర్టు బెంచ్ నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# బండారును విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదు

పరవాడ: మండలంలోని లంకెలపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రౌతు శ్రీనువాసరావు హజరైనారు. అనంతరము ఆయన మాట్లాడుతూ లంకెలపాలెంలో 56వవార్డులో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వైసిపి నాయకులు చేసిన ఆరోపణలు హాస్యస్పదమని, దీనిని తెదేపా నాయుకులు తీవ్రంగా ఖండించామన్నారు. తెదేపా ప్రభుత్వంలో అభివృద్ధి చేసిన పనులను ప్రతి సంవత్సరం కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నామన్నారు. లంకెలపాలెం, మంత్రిపాలెం, మర్రిపాలెం, ప్రాంతాల్లో రూ.10 కోట్లు పైగా అభివృద్ధి పనులు చేశామని ఇప్పుడు కూడ రూ.1.50 కోట్లు అభివృద్ధి పనులు చేయుటకు సీద్ధంగా ఉన్నామన్నారు. తెదేపా అధికారంలోనే జివిఎంసి గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఎమ్మెల్యే బండారును విమర్శించే అర్హత వైసిపి నాయుకులకు లేదని, ఇప్పటికైన అసత్య ఆరోపణులు మానుకొని అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రౌతుమూర్తి ద ్సల్లా చెల్లారావు, ఉరుకూటి అప్పలనాయుడు, కింతాడరాము, గనిరెడ్డి నాగేశ్వరరావు, జోగి అప్పలరాజు, దామరోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9 నుండి ఘంటసాల గానోత్సవాలు

### -పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ సబ్బంహరి



విశాఖపట్నం : సుమధుర గాయకుడు ఘంటసాల 44వ వర్థంతి సందర్భంగా ఈ నెల 9 నుండి 3 రోజుల పాటు నిర్వహించనున్న ఘంటసాల గానోత్సవాలకు సంబంధిం చిన గోడ పత్రికను బుధవారం సీతమ్మ ధారలోని తన నివాసంలో లోక్‌సభ మాజీ సభ్యులు సబ్బం హరి ఆవిష్కరించారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు డాబాగార్డెన్స్ ప్రేమ సమాజం ఆడిటోరియంలో ఘంట సాల గానోత్స వాల పేరిట నిర్వహించ నున్న సినీ సంగీత విభావరిలో నగరానికి చెందిన ప్రఖ్యాత గాయనీ గాయకులు పలు గీతాలు ఆలపించనున్నారని వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమల రావు చెప్పారు.

9వ తేదీన సాయంత్రం 6 గంట లకు ఎ.యు. వీసీ ఆచార్య గొల్లపల్లి నాగేశ్వరరావు, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు బొమ్మిడి సత్య నారాయణ, సహాయ కార్యదర్శి ఇందిరా సాహినిలు పాల్గొన్నారు.



# రేపు ఏఎస్‌పేటలో అభయాంజనేయస్వామి తీర్థం

అనకాపల్లి : ఈనెల 9వ తేదీన కశింకోట మండలంలోని అమీన్ సాయిబ్‌పేట (ఏఎస్‌పేట)లో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్ఈసీఎస్ చైర్మన్ మలసాల రమణరావు, జెట్పీటీసీ మలసాల ధనమ్మ, ఆలయ చైర్మన్ మలసాల కుమార్‌రాజా ఒక ప్రకటలనో తెలిపారు. దీనిలో భాగంగా ఎడ్ల పందాలు, భారీ అన్నసమారాధన, రేలారే, రేలా, చింతామణి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గృహ నిర్మాణాలకు అనువైన భూములను గుర్తించండి

### రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద చేపడుతున్న గృహాలకు అవసరమైన ప్రభుత్వ భూములను సత్వరమే గుర్తించి ఎపి టిడ్కో సంస్థకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబరులో రెవెన్యూ, వుడా, జివియంసి అధికారులతో భూ వివరాలపై సమీక్షించారు. ఎపి టిడ్కో కింద జిల్లాలో మూడు దశల్లో 54వేల 299 గృహాలను చేపట్టడం జరుగుతోందని, విశాఖ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో ఇప్పటికే కొన్ని చోట్ల గృహాలు ప్రారంభమయ్యాయని, మరికొన్ని చోట్ల టెండర్లస్థాయిలో వున్నాయని, కొన్ని నియోజకవర్గాల్లో భూమి వివాదాల్లో వుందని తెలిపారు. మూడవ దశలో చేపట్టనున్న 35,899 గృహాలకు గానూ 350 ఎకరాల భూమి అవసరం వుందని అన్నారు. అందుకోసం ప్రభుత్వ భూములన్నింటిని గుర్తించి, బోర్డులు ఏర్పాటు చేయాలని కోర్టు కేసులు వున్న వాటిని త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. ఈసమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.సృజన, ఎపి.టిడ్కో ఎస్ఇ కుమార్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసన్, విశాఖ అర్బన్, రూరల్ నియోజకవర్గాల తహశీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

# సమకవి సమయం

## 'భగవత్ సంకల్పం'

అబ్బో! ఏముందో! ఎటుందో! ఎంతుందో!
ఎక్కడెక్కడ ఎమెమి దాచుకుంటుందో!
లాలి పోసుకొచ్చింది
డ్రస్సింగ్ రూమ్‌కెళ్లింది
తల్పు గెడవేసింది
నన్ను బైట నిలబెట్టింది ...॥అబ్బో॥
లోసుగులల్లా! ... ముసుగుల్లో
సింగారించుకొని
తల్పుగెడ తీసింది
అద్దం ముందు నిల్చునట్లు
నా ముందు నిల్చోంది
ఎగాదిగా చూసుకొని
తమాషా చూపిస్తుంది.
నీకు లేని అందాలు నా కున్నాయంటుంది
అది భగవత్ సంకల్పమే అంటుంది ...॥అబ్బో॥
కంటికెమో!... కాటుక దిద్దోంది
నుదుటకెమో!... పాపిడి బోట్టుపెట్టోంది
చెవులకెమో!.. లోలాకులు పెట్టోంది
వాలు జడకెమో!... జడగంటలు పెట్టోంది
మెడకెమో!.. రాళ్ల నక్లేస్ పెట్టోంది.
చేతివ్రేళ్లకెమో!... అంజి ఉంగరం పెట్టోంది
నడుంకెమో!.. వడ్డానం పెట్టోంది
బొడ్డుకుచ్చుకెమో!... వెండితాళం చెవిగుత్తు పెట్టోంది
అచ్చం గంగిరెడ్డులా!... ముస్తాబైయింది... ॥అబ్బో॥
మిటకరించి చూస్తున్నావ్వ్... మిరిమిట్లు గెల్పు
చున్నదా! నా అందం అన్నది
చీ॥ చీ॥ ఎం మగోలయ్యా మీరు.
ఎమిటా!.. ఎడ్డాలు
ఎమిటా!.. మీసాలు నాకులేని అందాలు నీకిచ్చాడు
అది భగవత్ సంకల్పమే!
మానును పైన చంపలకు తాకితే
చిరాకు... చిరాకు అన్నింది
దూరం.. దూరం అంటుంది... ॥అబ్బో॥

... కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : మాఘ; తిథి: అష్టమి మ.1.21; విశాఖ సా.5.24; రా.వ.9.42ల 11.25. | గురువారం 08-02-2018

**మేషం** : కాంట్రాక్టర్లకు అధికమైన ఒత్తిడి తప్పదు. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. ఇంటర్వ్యూలలో శ్రద్ధ వహించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవుతుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిదని గమనించండి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. స్నేహ పరిచయాలు విస్త రిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. షేర్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. పండ్లు, పూలు, కూర గాయల వ్యాపారస్తులుకు లాభదాయకం. **కన్య** : లిటిగేషన్ వ్యవహా రాలలో జాగ్రత్త వహించండి. ధనం సమయానికి అందుట వలన సంతృప్తి కాన వస్తుంది. బంధుమిత్రులతో సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండుమిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రవాణా రంగాలలో వారికి మిశ్రమ ఫలితం కానవస్తుంది. రచయితలకు, పత్రికా రంగంలో వారికి కీర్తి, గౌరవాలు పెరుగుతాయి. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు అనుకూలిస్తాయి. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. మార్కెటింగ్ రంగాల్లో వారికి, పత్రికా, ప్రైవేటు సంస్థల్లో వారికి మార్పులు అనుకూలిస్తాయి. ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగిస్తుంది. స్త్రీలు ప్రముఖుల సిఫార్సుతో దైవ దర్శనాలను త్వరగా ముగించుకుంటారు.నిరుద్యోగులు భవిష్యత్ గురించి పథకాలు వేసిన సత్ఫలితాలు పొందుతారు. ఖర్చులు అధిక మవు తాయి. **కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. చేపట్టిన పనులు మంద కొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అందజేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విష యాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికా రులతో అవగాహన కుదరదు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు ఒడిదు డుకులు తప్పవు. కొంత మంది మీ సహాయం పొంది మిమ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకు గురవుతారు.

# సాయిబాబా చిన్న కథలు



## విద్య - వినయం

ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ ఈశ్వరచంద్ర విద్యాసాగర్. ఒకసారి ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ప్రక్క గ్రామంలో ఉపన్యాసం యివ్వడానికి వెళ్లాడు. విద్యాసాగర్ ఉపన్యసిస్తున్నారంటే జనం అధిక సంఖ్యలో వచ్చేవారు. ఒక బ్రిటిష్ ఆఫీసరు అతని ఉపన్యాసం వినడానికి చబయలుదేరాడు. అతడు ట్రెయిన్‌లో ఒక సూటుకేసుతో ప్రయాణం చేశాడు. అదే రైలులో విద్యాసాగర్ కూడా వున్నాడు. చేరవలసిన గ్రామం స్టేషన్‌లో ఈ యిద్దరూ రైలు దిగారు. ఆ ఆఫీసర్ రైలు దిగిన వెంటనే "ఏయ్! కూలీ, కూలీ అంటూ అరవడం మొదలుపెట్టాడు.. ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఆ ఆఫీసర్‌ను సమీపించి, "ఏమండీ! ఈ సూటుకేస్ చాలా చిన్నదే కదా! దీనిని మోయడానికి కూలీ ఎందుకు? మీరు మోయలేరా! అనవసరంగా డబ్బు ఎందుకు ఖర్చు చేస్తారు? పైగా ఇక్కడ ఎవరూ కూలీలు కనిపంచడం లేదు. టైమ్ కూడా వేస్ట్." అన్నాడు.

ఆ ఆఫీసర్ "నేను ఆఫీసరును. నా సూట్‌కేసును నేనే మోసుకోవడం నాకు ఎంత ఆగౌరవం. నాకు ఎన్నో డిగ్రీలున్నాయి. అంత చదువుకుని ఇటువంటి మోటా పనులు నేను చేయలేను." అన్నాడు. విద్యాసాగర్ అప్పుడు, "విద్యకు వినయమే భూషణం. ఆడంబరము కాదు. ఇంత భారీ దేహాన్ని మోయగలుగుతున్నావు. ఇంత చిన్న పెట్టె మోయలేవా?" అన్నాడు. అయితే ఆ ఆఫీసరు ఈ మాటలను లెక్కచేయక కూలీ కోసం వెదుకుతున్నాడు. అతని అవస్థను గమనించి విద్యాసాగర్ తానే అతని పెట్టెను మోసు కుంటూ స్టేషన్ బయటకు తెచ్చాడు. విద్యాసాగర్ నిరాడంబర ప్రవర్తన వలన ఆ ఆఫీసరుకు అతడు ఎవరు, ఏమిటి అనే ఆలోచన కలుగలేదు. విద్యాసాగర్‌కు కూలీ డబ్బులు ఇవ్వ డానికి ఆ ఆపీసరు పర్సు తెరిచాడు. విద్యాసాగర్, "అయ్యా! ఈ సేవయే నాకు కూలీ" అంటూ గబగబా వెళ్లిపోయాడు.

ఉపన్యాసం జరిగే చోటుకు చేరుకున్నాడు ఆఫీసరు. వేదిక మీద పూలమాలలతో విద్యాసాగర్‌కు స్వాగతం పలుకుతున్నారు నిర్వాహకులు. ఈ దృశ్యాన్ని చూశాడు ఆఫీసరు. రైల్వే స్టేషన్‌లో తన పెట్టెను మోసిన వ్యక్తియే ఆనాటి ప్రధాన ఉపన్యాకుడని గుర్తించాడు. " అయ్యో! ఇంత గొప్ప వ్యక్తి చేత నేను పెట్టెను మోయించాను" అని బాధపడ్డాడు. తన ప్రవర్తనకు సిగ్గు పడ్డాడు.

విద్యాసాగర్ విద్య ముందు తన చదువు ఏపాటిది? సూర్యుని వంటి విద్యాసాగర్ ఎదుట తాను ఒక మిణుగురు పురుగు లాంటివాడు అని అనుకున్నాడు ఆ ఆఫీసరు. విద్యాసాగర్ సార్థక నామధేయుడు. నిరాడంబరత్వానికి, సేవాభావానికి ఒక ప్రతీక విద్యాసాగర్ జీవితం.

...సశేషం

# సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# బంద్‌ను విజయవంతం చేయండి

## జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ

విజయనగరం: రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరశనగా 8న జరగనున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. బంద్ విజయవంతం ద్వారా ప్రభుత్వాలపై ప్రజలకు గల మనో భావాలను తెలపాలని ఆయన కోరారు.బుధవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశములో ఆయన మాట్లాడారు.నాలుగేళ్లు అధికారం చెలాయించిన ముఖ్యమంత్రి కేంద్రంతో సఖ్యతగా మెలగాలని చెప్పి ఇపుడేమో కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ, గిరిజన యూనివర్సిటీ, సాంస్కృతిక అకాడమీ, పుడ్‌ప్రాసెసింగ్, ఉద్యాన కళాశాల, విశాఖకు రైల్వేజోన్ వంటి హామీలు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చాంద్రబాబునాయుడులు జిల్లా ప్రజలను మోసం చేసారని శ్రీనివాసరావు అసంతృప్తి వ్యక్తం చేసారు.ఉత్తరాంధ్ర జిల్లాలో అధికశాతం గల గిరిజనుల కొరకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన కేంద్రప్రభుత్వం చాలీచాలని నిధులిచ్చి యూనివర్సిటీని ఎలా పూర్తిచేస్తుందని ఇది గిరిజనులకు చేసిన అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలు నివసించే ఈ జిల్లాకు ముఖ్యమంత్రి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రకటించి దానిని ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేసారు. నీటి ప్రాజెక్టులు పూర్తి కాని పరిస్థితి రైతులకు అవస్థలు పాలు జేస్తుందన్నారు.జిల్లాకు చుట్టం చూపుగా వచ్చినపుడల్లా కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు తరచూ గురజాడ అప్పారావుగారిని ప్రస్తావిస్తారని కానీ గురజాడ సూక్తులు మరచి పోతారని శ్రీనివాసరావు వ్యంగంగా అన్నారు. గురజాడ సూక్తిలోని దేశమంటే ప్రజలు అన్న మాటకు విలువ ఇవ్వకుండా ప్రజాసమస్యలు అశోక్ గాలి కొదిలేస్తారని ఆయన అన్నారు.

ఆయన జిల్లాకు వచ్చినపుడు ప్రజలు సమస్యలు చెబితే తాను కేంద్రమంత్రినంటారు. కేంద్రం, రాష్ట్రానికి , జిల్లాకి ఇంత అన్యాయం చేసినా ఆయన కేంద్రమంత్రిగా స్పందించరని అన్నారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి ముందు కేంద్రకేబినెట్‌లో పెడుతుందని మరి అశోక్ కేబినెట్‌మంత్రిగా బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఎందుకు ప్రస్తావించలేదని శ్రీనివాసరావు నిలదీశారు. భోగాపురం విమానాశ్రయంతో జిల్లా భౌగోళిక పరిస్థితులు మారిపోతాయని చెప్పిన అశోక్ తన శాఖకు సంభందించిన ఈ విమానాశ్రయం శంఖుస్థాపన ఎప్పుడో చెప్పలేక పోవడం ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి అశోక్ మాటలు విశ్వసించే పరిస్థితులలో జిల్లా ప్రజలు లేరని ఈసారి వారికి తగిన బుద్ధి చెపుతారని శ్రీనివాసరావు హెచ్చరించారు. సమావేశములో జిల్లా పార్టీనాయకులు పిల్లా విజయకుమార్, మాజీ ఏఎమ్‌సి.చైర్మెన్ ఇంటి గోపాలరావు, పార్టీ నేతలు అవనాపు విక్రమ్, కనకల రఘురామారావు, పొట్నూరు సన్యాసినాయుడు, పతివాడ సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఫొటోరైటప్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను)

# నిరాశ్రయులను బాగా చూసుకోండి...

## న్యాయసేవా సాధికారిక సంస్థ కార్యదర్శి శ్రీహరి

విజయగనరం: నిరాశ్రయుల వసతిగృహాల్లో ఉన్న నిరాశ్రయులను, వితంతువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇక్కడున్న వారు నిరుపేదలేనని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.శ్రీహరి తెలిపారు. సుప్రీంకోర్టు, ప్రధాన జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్వదావ షెల్టర్‌హెూమ్స్, మునఇసపల్‌నైట్ షెల్టర్ హెూమ్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. షెల్టర్ హెూమ్‌లోఉన్న వితంతువుల గురించి ఆరా తీశారు. నిరాశ్రయులకు కల్పిస్తున్న భోజనం, వసతి,ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా రావాల్సిన నిధులు గురించి చర్చించారు. దాసన్నపేట రైతు బజారు వద్దనున్న స్వదాన షెల్టర్‌లో మహిళలు మాత్రమే ఉంటారని, ప్రస్తుతం 30 మంది ఉన్నారని సిబ్బంది వివరించారు. అగ్నిమాపక కేంద్రం ఎదురుగా ఉన్న మున్సిపల్ నైట్‌షెల్టర్ హెూమ్‌లో 25 మంది మహిళలు, ఐదుగురు వితంతువులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీకి చెందిన పిఎల్‌వి మణివేలు, సిబ్బంది, షెల్టర్‌హెూమ్ సిబ్బంది, డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి


ప్రచారం చేస్తున్న సిపిఐ నాయకులు

నర్సీపట్నం : పాడేరులో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కోరారు. పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో సిపిఐ 23వ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం ప్రజాపోరాటాలతో ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నార. అధికార, ప్రతిపక్ష పార్టీలు దొందూదొందే అన్నారు. బాక్సైట్ ఉద్యమం, ప్రత్యేక రైల్వేజోన్, ఆంధ్రాకు ప్రత్యేక హోదా తదితర విషయాలపై మొదటి నుండి ఒకే వైఖరి అనుసరిస్తున్నామన్నారు. స్థానిక సమస్యలు పరిష్కారానికి నర్సీపట్నంలో బంద్ నిర్వహించిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. రెండు పార్టీలు సబ్‌ప్లాన్ నిధుల్లో దళిత గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. చంద్రన్న ముందడుగు పేరుతో ప్రజలను మోసం చేసేందుకు మరో ముందడుగు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎం.అప్పలరాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండలరావు, సిపిఐ గ్రామీణ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, డిహెచ్‌పిఎస్ నాయకులు యాదగిరి దాసు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ కార్మికుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కార్మికులు

నర్సీపట్నం : నర్సీపట్నం డిపోలో సమస్యల పరిష్కారం కొరకు నర్సీపట్నం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా డిపో సెక్రటరీ వి.వి.రావు, డివిజన్ సెక్రటరీ వై.రమణ, పివిఎస్.బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎంఆర్.రాజు మాట్లాడుతూ వెహికల్ కండిషన్స్ మెరుగుపరచాలన్నారు. రద్దు చేసిన 14.45 హైదరాబాద్ షెడ్యూల్‌ను తిరిగి పునరుద్దరించాలన్నారు. యూనియన్ పక్షపాత వైఖరి విడనాడాలన్నారు. యూనియన్ పక్షపాత వైఖరి విడనాలని తెలిపారు. పాడైన టిమ్‌లను రిపేరు చేయించాలని, డిపోలో ఒడిలను రద్దు చేయాలని, రానున్న వేసవి కాలంలో సిబ్బందికి మంచినీటిసౌకర్యం కల్పించాలన్నారు. ఆర్టీస గుర్తింపు పొందిన గవర్నమెంట్ సిక్‌లపై చార్జీ షీటు ఇచ్చు విధానం విడనాడి జీతం కల్పించాలన్నారు. గేలేజికి సరిపడా టూల్స్, మెటీరియల్స్ సరఫరా చేసి పని భారము తగ్గించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# 11న సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవం

యలమంచిలి రూరల్ : సూర్యనారాయణ స్వామివారి కల్యాణోత్సవాన్ని ఈ నెల 11న ఘనంగా నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. యలమంచిలి గొల్లల కొండపై వేంచేసియున్న స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు తెలిపారు. మాఘ మాసం చివరి ఆదివారం, ఏకాదశి రోజున ఉషా, ఛాయా సమేత సూర్యనారాయణ స్వామివారికి వేదపండితుల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గనే భక్తులు ముందుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదే రోజు సాయంత్రం హరికథ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ సభ్యులు కోరారు.

# 12,16 తేదీల్లో డి-వార్మింగ్

విజయగనరం: ఈనెల 12, 16తేదీల్లో నిర్వహించనున్న నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ 2 కె.నాగేశ్వరరావు అన్నారు. ఆయన తన కార్యాలయంలో దీనిపై వైద్యఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల బారిన పడి అనారోగ్యం, రక్తహీనతకు లోనవుతున్నారని చెప్పారు. ఏడాది నుంచి 18ఏళ్ల లోపు వయసుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు తగిన మోతాదులో వేయాలన్నారు. 4లక్షల 6, 567 మంది విద్యార్థులను గుర్తించారని, వారందరికీ ఈ మాత్రలు వేయాలని చెప్పారు. ఈ మాత్రలను పిహెచ్‌సిలకు సరఫరా చేశామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యసిబ్బంది, 108వాహనాలను అప్రమత్తంగా ఉంచాలన్నారు. ఈనెల 12న అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అనంతరం డి-వార్మింగ్‌కు సంబంధించినే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సమావేశంలో డిఎంహెచ్ఒ సి.పద్మజ, డిసిహెచ్ఎస్ ఉషశ్రీ, ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ పీడీ ఎఇ రాబర్ట్స్, జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్ సీతారామరాజు, బిసి సంక్షేమాధికారి కుష్బూ కొఠారి, వికలాంగ సంక్షేమశాఖ ఎడి పద్మావతి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# నేడు కేంద్రబడ్జెట్‌కు నిరసనగా బంద్

విజయనగరం: కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 8న వామపక్షాలు తలపెట్టిన బంద్‌ను జిల్లాలో విజయవంతం చేసేందుకు కాంగ్రెస్, వైసీపీ మద్దతు పలికాయని వామపక్ష నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక అమర్‌భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ బంద్‌లో జిల్లా ప్రజలు, విద్యార్థులు, విద్యాలయాల యాజమాన్యాలు, సినిమాహాళ్ల యాజమాన్యం, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గోవాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. కామేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) నాయకులు బెహర శంకరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్ల ఆదిరాజు, వైసీపీ నాయకులు పిల్లా విజయకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. కృష్ణంరాజు, బుగత సూరిబాబు, సిపిఎం ప్రతినిధి రెడ్డి శంకరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రొంగలి పోతన్న, కాంగ్రెస్ నాయకులు బొంగ భానుమూర్తి, వైసీపీ నాయకులు ఆశపు వేణు పాల్గొన్నారు.

# రైతు బజార్లుతో వినియోగదారులకు మేలు

## ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం: రైతు బజార్లుతో వినియోగదారులకు మేలు కలుగుతోందని విజయనగరం మునిసిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. ఎలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి రైతుబజార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులకు రైతులకు మధ్య వారధిగా, చక్కటి పరిశుభ్రమైన వాతావరణంలో, సరైన తూకంతో, నాణ్యమైన కూరగాయలను వినియోగదారులకు అందించాలని అన్నారు. లీగల్ మెట్రాలజీ దినోత్సవం, వినియోగదారుల దినోత్సవం వంటి కార్యక్రమాలద్వారా రైతులను, వినియోగ దారులను చైతన్య పరుస్తున్నందులకు గాను ఈ సందర్భంగా ఉత్తమ రైతుబజార్ ఎస్టేట్ అధికారిగా లోచర్ల ఉమామహేశ్వరరావుకు చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఎలయన్స్‌క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్‌లు అవార్డును అందచేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, మహిళాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు కర్రోతు నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# 40కిలోల గంజాయితో ముగ్గురు అరెస్టు

రావికమతం : మండలంలోని కన్నంపేట జంక్షన్ వద్ద తెల్లవారుజామున దాడి చేసి 40కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులు ముగ్గురిని అరెస్టు చేశామని కొత్తకోట ఎస్సై డిశేఖరం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు కన్నంపేట జంక్షన్ వద్ద నిఘా ఉంచి కన్నంపేట జంక్షన్ వైపు వెళుతున్న కారును తనిఖీ చేయగా 40కిలోల గంజాయి రెండు పాలిథిన్ బ్యాగుల్లో ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నామన్నారు. గంజాయి తరలిస్తున్న మాకవరపాలెం మండలం చంద్రయ్యపాలెంకు చెందిన సబ్బవరపు శివకుమార్, రోలుగుంట మండలం బిబి.పట్నం గ్రామానికి చెందిన పిల్లా సూర్యనారాయణ, చిటికెల సూరిరెడ్డిలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి కారుతో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నామన్నారు.

# ప్రోత్సహక బహుమతులు పంపిణీ

నాతవరం : గునుపూడిలో పరదేశమ్మ పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. వీటిలో 50 మంది పాల్గన్నారు. పోటీలకు సర్పంచ్ సుర్ల స్వామినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ న్యాయనిర్ణేతగా వ్యవహరించింది. ముగ్గుల పోటీల్లో నైపుణ్యం చూపించిన వారికి పికెగూడెం పిఎసిఎస్ డైరెక్టర్ సుర్ల శ్రీను సొంత నిధులతో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంపిటిసి సభ్యులు చింతకాయల వెంకటశివ, గునుపూడి పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సభ్యుడు సూరిబాబు, వైసిపి మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బోసి పరదేశి, వైసిపి యూత్ ప్రతినిధి రెడ్డి దివానం, మాజీ ఉప సర్పంచ్ సిహెచ్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.43/2015**

**బిట్వీన్**

**కాంద్రేగుల సూరి ప్రకాశరావు** ...ప్లెయింటిఫ్

**అండ్**

**మణికొండ నాగేశ్వరరావు** ...డిఫెండెంట్

**టు**

**మణికొండ నాగేశ్వరరావు**
**S/o. కోటయ్య, వ్యాపారం,**
**కునిపాలెం విలేజ్,**
**వల్లాటిపాలెం మండలం,**
**ప్రకాశం జిల్లా.**

ప్లెయింటిఫ్‌కు రావలసిన బాకీ రాబట్టుకునే నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేయగా సదరు దావా యందు పై కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **19-02-2018 తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు **ఉ.10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.

**J.ఆనంద్,**
**అడ్వకేట్,**
**అనకాపల్లి.**

# రబీ రుణ లక్ష్యం రూ.555 కోట్లు

విజయనగరం: అన్నదాతకు రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు బ్యాంకు అధికారులకు సూచించారు. 2017-18 లో రబీ కాలంలో రైతులకు రూ.55కోట్లు లక్ష్యంగా నిర్దేశించామని, రూ.417 కోట్లు రుణాలు అందించామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మంది రంలో వివిధ బ్యాంకుల అధికారులతో జిల్లా ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన రైతులకు రబీలో పంట రుణాలు అందించి రైతులను ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. రైతుల పరిస్థితులను అవగాహన చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడానికి బ్యాంకుల్లో సబ్సిడీ జమ చేస్తోం దని, అయినా బ్యాంకర్లు పేదలకు పథకాలు మంజూరు చేయడానికి ముందుకు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీచేసి పేదల అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలోని 39 బ్యాంకులు 3587 మంది లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేయడానికి అంగీకరిస్తే 3576 మందికి జిల్లా కలెక్టర్ పథకాలు మంజూరు చేసి రూ.35 68లక్షలు సబ్సిడీ విడుదల చేశారని తెలిపారు. పూర్తిస్థాయిలో పథకాలు గ్రౌండింగ్ చేయాలని స్పష్టం చేశారు.బిసి అభ్యుదయ యోజన పథకంలో పురపాలక సంఘాల పరిధిలో 150 మందికి, గ్రామీణ ప్రాంతాల్లో 523 మందికి పథకాలు మంజూరుకు లక్ష్యంగా నిర్ధేశించా మన్నారు. గ్రౌడింగ్ చేయాల్సిన యూనిట్లను ఫిబ్రవరి నెలాఖరుకు, 2017-18 ఆర్థిక సంవత్సరంలో గ్రౌడింగ్ చేయాల్సిన యూనిట్లను మార్చి నెలాఖరు నాటికి గ్రౌడింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎల్‌డిఎం గురవయ్య, నాబార్డు డిడిఎం హర్షవర్ధన్, ఎస్‌విజిబిఆర్ఎం ఎల్.సుధీర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జెడి లీలావతి, పశుసంవర్ధకశాఖ జెడి వై.సింహాచలం, ఉద్యానవనశాఖ డిడి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, ఐటిడిఎ ఎపిఒ విఎస్ ప్రభాకరరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు పోటీలు

విజయనగరం : విద్యార్థుల్లో అంతర్గతంగా దాగున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సంగీత, నృత్య పోటీలు నిర్వహిస్తున్నట్లు మున్నా మైఖేల్ డ్యాన్స్ అకాడమీ వ్యాఖ్యత ఊర్మిళ విజ్వానీ తెలిపారు. మంగళవారం అకాడమీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాలంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 12, 13, 14 తేదీల్లో స్థానిక గురజాడ కళాభారతిలో విద్యార్థులకు పాటలు, నృత్యం, విచిత్రవేషధారణపోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ విభాగంలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని, విజేతలకు చివరిరోజు అందజేస్తామని చెప్పారు. 12న విచిత్ర వేషధారణ, పాటలు, శాస్త్రీయ నృత్యం పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 12న విచిత్ర వేషధారణ, శాస్త్రీయనృత్యం, 13న ఫ్యాషన్ షో, డ్యాన్స్ పోటీలు, కపుల్ వాక్ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణంలోని అన్ని కళాశాలల, పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పూర్తి వివరాలకు 8897711006ను సంప్రదించాలని కోరారు. మీడియా సమావేశంలో డాన్స్ అకాడమీ నిర్వాహకులు మున్నా, సహాయకులు రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పానుగంటి సేవలు చిరస్మరణీయం

విజయనగరం: జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం పూర్వ కోశాధికారి పానుగంటి వెంకటసుబ్బారావు అకాల మరణం సంఘానికి తీరనిలోటని రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కె.పి.ఈశ్వర్, జిల్లా కార్యదర్శి గిడుతూరి పైడితల్లి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సంఘం బలోపేతానికి ఆయన అన్ని విధాల సేవలు చేశారని వారిని ఆదర్శంగా తీపుకుని సభ్యులు స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

**SALE NOTICE**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**E.P.142/2013 IN O.S.37/2009**

**Between:**

**Smt.Thottempudi Ammaji, W/o.Late Laxminarayana Hindu, aged 56 years, house hold duties, r/at Flat No.402, Sri Vishnu Apartments, Daspalla Hills, Visakhapatnam ...D.Hr/Plaintiff**

**And:**

**Smt.Vegiraju Anuradha @ Radha, W/o Sri.Nagavarma, Hindu, aged 34 years, house hold duties, r/at D.No.7-7, RH Colony, P.M.Palem, Last Bus Stop, Ramalayam Street, Madhurawada, Visakhapatnam Rural Mandal, Visakhapatnam. ...J.Dr/Defendant**

It is to inform to the public that the schedule property belongs to the J.Dr will be sold by way of auction before the Honourable Principal Senior Civil Judge Court at Visakhapatnam at 10:30 AM on 05-03-2018 and persons interested to participate in the said auction and purchase it they can appear and participate in the auction of the schedule property in open court.

**SCHEDULE**

All the site measuring an extent of 39-583 sq,yards or 33.096 sq.mts being undivided and unspecified share out of the total extent of 475 sq yards or 397.13 sq.mts together with Flat No.1 in first floor measuring built up area of 972 sft (including common areas) with one car parking measuring 80 sft in stilt floor of 'SRI SAI SRINIVASA RESIDENCY' situated at Lakshivanipalem covered by zeroyat patta nos.1412/12 & 13/174530, S.Nos. 10/8C1 and 10/8C2 of pothinamallayyapalem village within the limits of GVMC. Visakhapatnam District and Pendurthi Registration Sub-District and bounded by: **East : Land belongs to meesala Polupalli and others with RCC House, South : 80 feet wide road, West: Remaining site belongs to site owners, North: Bethany school compound and site belongs to Meesala Polupalli.**

**Boundaries of Flat No.1 in first floor measuring 972 sft:**

**East: Flat No.2, South: Open Space, West: Open Space, North: Common corridor and common stair case**

**Value as per D.Hr : Rs.8,50,000/-**
**(Rupees Eight Lakhs Fifty Thousand only)**
**Value as per Amin : Rs.20,00,000/-**
**(Rupees Twenty Lakhs Only)**

**BEVARA SATYANARAYANA**
**Advocate for D.Hr/Plaintiff**
**D.No.48-5-52, Srinagar,Visakhapatnam-16.**
**Ph: 0891-2521076, 2702420, Cell: 9440527406**

# గోదావరిలో విహరించిన జడ్పీచైర్మన్ బృందం



యానాం : పర్యాటక అందాలను వీక్షించేందుకు గౌతమీగోదావరిలో సీగల్స్ బోటపై జిల్లాపరిషత్ చైర్మన్ తోట నవీన్ బృందం విహరించారు. బుధ వారం స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్‌లో గోదావరిలోని ఐలాండ్ 5, మడా అడవులను వీక్షించారు. ఈయనతోపాటు సుమారు 50 మంది జడ్పీటీసీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ పర్యాటకులు విక్షించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు బాగున్నాయన్నారు. కేరక్షాలోని ఉన్న ప్రకృతి అందాలు గోదావరి సముద్ర తీర ప్రాంతంలో ఎంతో అకర్షణీయంగా ఉన్నాయన్నారు. వివిధ పాయలు మడా అడవుల అందాలు పర్యాటకులను అకట్టకోనే విధంగా ఉన్నాయన్నారు. రోజంతా విహరించేలా ఏర్పాట్లు చేస్తే పర్యటకుల తాకిడి పెరుగుతుందన్నారు. దీనికి అవసరమైన నిధులు కేటాయించి పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

# గిట్టుబాటు ధర ఇవ్వండి

## రైతుల చర్చలు విఫలం - దుంప రైతుల ధర్నా

పెద్దాపురంః దుంప రైతులు - సాగు మిల్లర్లకు మధ్య గిట్టుబాటు ధరపై స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సాగో మిల్లర్లకు దుంప రైతులతో అధికారులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా దుంప రైతు నాయకులు పుట్టా సోమన్న చౌదరి మాట్లాడుతూ పట్టుకు రూ. 1,200లు ఇస్తేనే పరిశ్రమలకు దుంపను తోలుతామని ఖరాఖండీగా తెలిపారు. దీనిపై పట్టుకు రూ. వెయ్యి (1,000) ఇస్తామని అంతకన్నా మేము ఎక్కువ ఇవ్వలేమని అధిక ధరకు కొనుగోలు చేసి, వ్యాపారం నిర్వహించడం కష్టతరంగా ఉన్నదని మిల్లర్లు తెలిపారు. దీనితో దుంప రైతులకు, సాగో మిల్లర్లకు మధ్య గిట్టుబాటు ధర విషయంలో చర్చలు విఫలం అయ్యాయి. సమస్య పరిష్కారించమని రైతులు ధర్నా నిర్వహించారు. చర్చలలో డిఎస్ఓ పి. ప్రసాద్, ఎడిఎ రత్నప్రశాంతి, సివిల్ సప్లయ్ డివిజన్ అధికారి పురుషోత్తమ దాసు, దుంప రైతు సంఘ నాయకులు రంధి సత్యనారాయణ, ఎండ్రు సత్తిబాబు, పాలచర్ల విశ్వనాథం, సాగో మిల్లర్లు, మాసిన వెంకట్రావు, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో జాతీయ రహదారిపై సత్యదేవుని నమూనా ఆలయం వద్ద రోడ్డు ప్రమాదాలపై రోడ్ సేఫ్టీ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సిఐ అద్దంకి.శ్రీనివాసరావు మరియు అన్నవరం ఎస్సై కె.పార్థసారధి అద్వర్యంలో రోడ్ అండ్ సేఫ్టీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా కార్లో ప్రయాణిస్తున్నవారిని ఆపి పుష్ప గుచ్చం ఇచ్చి స్వామివారి ప్రసాదము, పులిహోర అందచేశారు. ప్రతీ వాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోమని నెమ్మదిగా వెళ్ళమని తెలిపారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించ వలెనని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై చిరంజీవి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

భీమునిపట్నం : ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ఈనెల 10న తలపెట్టిన ధర్నా విజయవంతం చేయాలని ఎన్జీవో అధ్యక్షులు ఎం.ఈశ్వర్రావు చెప్పారు. దీనికి సంబంధించిన గోడ పత్రిక ను పి.ఆర్. టి.యు ప్రధాన కార్యదర్శి ఎం.రమాదేవి చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్రావు మాట్లాడుతూ ఈ నెల10 వ తేదీన చేయబోయే ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు హాజరు కావాలని ఆయన తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు కె.ముత్యాలరావు, ఎస్టీయు అధ్యక్షులు సి.హెచ్. సింహాచలం, యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.అప్పలనాయుడు, ఎపిటిఎఫ్ అధ్యక్షులు ఎస్.దొరబాబు, కాళ్ళ.సాయిబాబా, పక్కి.ఉత్తమ్ కుమార్, రామకృష్ణ, కొంకిపూడి. రామశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంద్‌కు వైఎస్సార్సీపి పూర్తి మద్దతు



రావులపాలెం : కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్‌లో చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ నేడు వామపక్షాలు పిలుపునిచ్చిన నేపద్యంలో ఈ బంద్‌కు వైఎస్సార్సీపి పూర్తి మద్దతు ఇస్తుందని కొత్తపేట నియోజక వర్గ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఈ బంద్‌లో ట్రేడ్ యూనియన్లు సహకరించాలన్నారు. ఈ సందర్భముగా ఆయన మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రత్యేక హెూదా 5 ఏళ్ళు కాదు 15 ఏళ్ళు అని చెప్పి మోసగించారని, విశాఖ రైల్వేజోన్ ప్రకటించకపోవడం, రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని చిర్ల అన్నారు. ఈ బందుకు వైఎస్సార్సీపి శ్రేణులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఎపియుడబ్ల్యుజె నాయకత్వం పిలుపు మేరకు జర్నలిస్టులు ఈ బందులో పాల్గొంటారని కొత్తపేట నియోజక వర్గ సెక్రటరి పమ్మి నరేష్ తెలిపారు.

# నూతన గృహ నిర్మాణాల పరిశీలన

పెద్దాపురంః పెద్దాపురం పరిధిలోని వాలుతిమ్మాపురం రహదారిలోగల ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న జి ప్లస్-3 గృహ సముదాయాల నిర్మాణాలను మునిసిపల్ ఆర్డీ కె. రమేష్ పరిశీలించారు. నిర్మాణాలను, లోపల ఉన్న సౌకర్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈయన వెంట మునిసిపల్ కమిషనర్ బి.ఆర్. శేషాద్రి, ప్రసాద్, నిర్మాణ సంస్థల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఫినాయిల్ తయారీపై శిక్షణ

పెద్దాపురంః స్థానిక మునిసిపల్ కార్యాలయం వెనుక ఉన్న మహాత్మా గాంధీ మునిసిపల్ పాఠశాల ఏర్పాటు చేసిన ఫినాయిల్ తయారీ శిక్షణా కార్యక్రమాన్ని ఎంఇఓ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. వృత్తివిద్యా శిక్షణలో భాగంగా ఫినాయిల్ తయారీపై శిక్షణ ఇచ్చిన వారితో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎంఎల్. శివజ్యోతి, ఉపాధ్యాయులు శివబాబు, దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలకు దరఖాస్తులు

యానాం : అసంఘటిత కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్మికశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ డి. మహేంద్రవర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 సంవత్సరానికి గాను 9, 10, 11, 12 తరగతులు చదువుతున్న కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు పొందుటకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మిగిలిన వివరాలకు ఆఫీసువేళ్లల్లో అధికారులను సంప్రదించాలన్నారు.

# నేడు రాష్ట్ర బంద్ కు వైసిపి మద్దతు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు మేరకు అన్నవరం టౌన్ వైసిపి అధ్యక్షుడు రాయవరపు. భాస్కరరావు ఆద్వర్యంలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపినిచ్చిన కారణంగా నేడు అన్నవరం పట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు నేడు ఉదయం 9 గంటలకు నేరెళ్ళ మ్మ గుడి వద్ద నుండి ప్రారంభమై స్థానిక స్కూళ్లను మరియు ప్రభుత్వ, వాణిజ్య కార్యాలయాలను మూసివేయడం జరుగుతుంది.

## భీమిలిలో ఈనెల10న

# జాతీయ లోక్ అదాలత్

భీమునిపట్నం : భీమిలి కోర్టులో ఈనెల10వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు భీమిలి 4వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె.మురళీ మోహన్ తెలిపారు. కోర్టులో ఉన్న రాజీకి అవకాశం కలిగిన కేసులతోపాటు సివిల్ కేసులు, లిటిగేషన్ కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించబడనున్నట్లు చెప్పారు. భీమిలి పరిధిలో ఉన్న నాలుగు కోర్ట్‌లకు సంభందించిన కేసులను కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ ఆవకాశాన్ని ఆయా సంభందిత వ్యక్తులు వినియోగించుకోవాలనీ ఆయన తెలిపారు.

# గాలి ముద్దుకృష్ణమ నాయుడుకు నివాళి



భీమునిపట్నం : మాజీ మంత్రి గాలి ముద్దు కృష్ణమనాయుడు అకాల మృతికి చింతిస్తూ స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో గంటా ప్రతినిధి సి.హెచ్. విజయ్ బాబు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దు కృష్ణమనాయుడు పదవిలో పార్టీ గెలుపు కోసం చాలా కష్టపడి పనిచేసే వారని తెలిపారు. అనంతరం ఆయిన నియోజకవర్గ పరిధిలో మండల, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్యనాయకులతో బూత్ కమిటీ, గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్ట చర్చలు జరిపారు. పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు. అంతే కాకుండా టీడీపీ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల కు చెప్పాలని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో మార్కెటింగ్ కమీటి చైర్మన్ కోరాడ.నాగభూషణరావు, భీమిలి డివిజన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజులు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డి.ఎన్.ఎ.రాజు, ఎంపిపి యరబాల కృష్ణవేణి, నాయకులు అనీల్ ప్రసాద్, కార్యదర్శులు, ఎమ్పీటీసీలు, జడ్పీటీసీలు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న ఆలయ అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళం

రావులపాలెం : ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రాజమండ్రికి చెందిన మోదుగుల మోహనరావు దంపతులు 25వేలు విలువ గల ఆధునిక ఆవిరి యంత్ర సామాగ్రిని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ యంత్రాలను ఈ నెల 25నాటికి ఆలయానికి అందజేస్తామని తెలిపారు.

# కురసం పేటలో బేటీబచావో బేటీపడావో ఇంటింట ప్రచారం




యానాం : ఆడపిల్లలను రక్షించండి అడపిల్లలను చదివించండి అంటూ కురసం పేటలోని ఇంటింట ప్రచారం నిర్వహించారు. బుధవారం ఉదయం కురంసపేట, ఓల్డ్‌రాజీవ్ నగర్, జిఎంసి బాలయోగి కాలనీలో స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ, చైల్డ్‌లైన్ సంస్థ సంయుక్తంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు కరపత్రాల ద్వారా ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అధికారి చింతారామజోగి, జి. శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ మహిళా సంఘ సభ్యులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత విలువలను కాపాడుకోవాలి

తాళ్లరేవు : జన్మనిచ్చిన తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తు ప్రతిఒక్కరూ మానవత్వ విలువలను కాపాడుకోవలసిన బాధ్యత ఉందని గుమ్మడి కూర్మయ్య తెలిపారు. కోరంగి పంచాయతీ చినబొడ్డు వెంకటయ్యపాలెంలో శ్రీధర నిర్మలాశ్రమంలో రెండవరోజు వైదాంత వైజ్ఞానిక సభలు జరిగాయి ఆశ్రమంలో ప్రభాత సేవ, పెద్దలకు ఇష్టానువిధానం, గురుభజన కార్యక్రమం నిర్వహించారు. సభలో గుత్తుకొండ దామోదరరెడ్డి, బొడ్డ సత్యనారాయణ, బోడ్డు కృష్ణమూర్తి మాట్లాడుతూ పూర్వికల నుంచి సంప్రదాయాలు కాపాడటంద్వారా గురు శిష్యుల అనుభందం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళల భక్తి గీతాలాపన ఆకట్టుకొంది. 25 మంది గురువులను శిష్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్ష కార్యదర్శులు కె. మహలక్ష్మి, వెంకటేశ్వర్లు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ బి.లక్ష్మి నరసింహరాజు, పి. వీరరాఘవులు, పి. అన్నవరం, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# బెంపూడిలో ఘోరమైన రోడ్డు ప్రమాదం



అన్నవరం : తూ.గో.జిల్లా తొండంగి మండలం బెండపూడి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విశాఖ నుండి విజయవాడ వైపు వెళుతున్న ట్రాలీ లారీ హోటల్లో నుండి వెనున ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో హెూటల్లో ఉన్న ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతి చెందిన వ్యక్తి తుమ్మలపల్లి సత్తిబాబు (40 సంవత్సరాలు) బెండపూడి వాసిగా గుర్తించి పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు యనమదల చేయూత

కాకినాడ: కాజులూరు మండలం శీల గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇంటితో సహా అన్నిటినీ కోల్పోయిన నేరేడుమిల్లి సత్యనారాయణ కుటుంబాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైద్యవిభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ యనమదల మురళీకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో సామాన్యునికి ఆపద ఎదురైతే ప్రభుత్వపరంగా ఏవిధమైన సహకారం అందటం లేదని వారు జీవితంపై భరోసాను కోల్పోతున్నారన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలలో ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ మే పూర్తి ఖర్చుతో ఇల్లు నిర్మించి, ఇల్లాలి పేరిట ఇస్తుందన్నారు. జిల్లా నాయకురాలు యనమదల గీత మాట్లాడుతూ పేదలను వారి గౌరవానికి భంగం కలగకుండా ఆదరించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తిని జగన్ మోహన్ రెడ్డి కొనసాగిస్తారని, జగన్ ఇవ్వబోయే ఇళ్ళపై పూర్తి హక్కులు పేదలకు దఖలుపడి, అవసరానికి దానిపై అప్పు కూడా తీసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయం గీత అందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటి సభ్యులు దాస్యం సుమన్, మోకన రామారావు, గ్రామ కమిటి నాయకులు ముర్రె పాపారావు, ఇనకోటి సుబ్బారావు తదితరులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇంధన పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



విశాఖపట్నం : ఇంధన పరిరక్షణపై ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఆనందపురంలోని సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాల, నడింపల్లి సత్యనారాయణరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలలో హెచ్‌పిసిఎల్, మిత్రా, ధరణి సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

భారతదేశం ఎక్కువగా పెట్రోల్ దిగుమతిపై ఆధారపడిఉన్నందున ప్రతిఒక్కరూ ఇంధనాన్ని పొదుపుచేయాలని, పరిశ్రమలలో మంచి నాణ్యతగల మిషనరీ వాడటం, ఐఎస్ఐ నాణ్యతగల వస్తువులు వాడటం తదితర చర్యల ద్వారా ఇంధనాన్ని ఆదాచేయవచ్చని వ్యక్తులు పేర్కొన్నారు. ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి మాట్లాడుతూ ఇంట్లో వాడుకునే ఎల్‌పిజి పొదుపుచేసే పద్ధతులను వివరించారు. సమాజహిత సంస్థ అధ్యక్షులు కె.వి.ఎస్. నరసింహం మాట్లాడుతూ ఇంధన సంరక్షణ ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి గ్లోబల్ వార్మింగ్ లేకుండా చూడగలమన్నారు. ఈ కార్యక్రమంలో సాయిగణపతి కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జాషువా జయప్రసాద్, వి. రాజు, నడింపిల్లి సత్యనారాయణ రాజు, డాక్టర్ జి. రాజశేఖర్, కె.ఎస్. రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి సర్టిఫికెట్లను అందచేసారు.

# అవంతిలో ఘనంగా టెక్నికా 2K18 ముగింపు వేడుకలు

భీమునిపట్నం : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు జరిగిన జాతీయ సదస్సు టెక్నికా 2K18 ముగింపు కార్యక్రమం బుధవారం సాయత్రం జరిగింది ఈ కార్యక్రమంకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులాపతి, జి.నాగేశ్వ రావు ముఖ్య అతిదిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతూ జాతీయ సదస్సు లు ద్వారా సమగ్ర మూర్తి మత్వాన్ని మరియు సాంకేతిక నైపుణ్యత పెంపోధించు కోవడానికి విద్యార్ధులకు ఎంతగానో ఉపయోగపడతాదని అన్నారు. నీట్ వరంగల్ లో అవంతి విద్యా సంస్థల ఉపాధ్యాయలకు బోధనా నైపుణ్య శిక్షణ ఇప్పించుటకు పరస్పర ఒప్పదం కుదుర్చుకున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం సివిల్ ఇంజినీరింగ్ విబాగానికి చెందిన ప్రోపసర్ యం.కుమార్ మాట్లాడుతూ పెరుగు తున్న ప్రపంచ నగర జనాభా మరియు విస్తరణ కు అనుగుణంగా రవాణా వ్యవస్థ ఎదురుకుంటున్న సవాలు వివరించారు. మెకానికల్ విబానికి చెందిన ప్రోఫసర్ యం.ప్రకాశ మయ్య మాట్లాడుతూ ప్రజలు మరియు వివిద సంస్థలు వినియోగిస్తున ఎయిర్ కండిషన్ వలన అధిక విద్యుత్ వినియోగం మరియు వాటి ద్వారా వెలువడే వాయువులు అధిక కాలుష్యానికి కారణమవుతున్నాయని అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన ఎయిర్ కండిషన్ వినియోగించకుండా ఆ ప్రదేశ వాతావరణానికి మరియు అవసరానికి అనుగుణంగా వాటిని తయారు చెయడం ద్వారా ఇందనాన్ని మరియు వాయు కాలుష్యాన్ని మరియు రేడియేషన్ని తగ్గించవచ్చు అని అన్నారు. ఇందులో కళాశాల వైస్ చైర్మన్ ఎం. నందీష్, జనరల్ సెక్రటరీ ఎం.ప్రియాంకా మాట్లాడుతూ ఈ కళాశాలలో నైతిక విలువలతో కూడిన నైపుణ్య వంతమైన విద్యార్థులను తయారు చేస్తూ సమాజానికి అందిస్తుందని ఆమె అన్నారు. టెక్నికా 2K18 సదస్సులో నిర్వహించిన పెపర్ ప్రెజెంటేషన్ పోస్టర్ ప్రెజెంటేషన్ , తదితరుల విబాగాలలో గెలుపొందిన వివిధ కళాశాల విద్యార్ధు లకు ఆంధ్రా యూనివర్సిటీ ఉప కులాపతి చేతుల మీదుగా బహు మతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.టి, కృష్ణయ్య మరియు డైరెక్టర్లు ఏ .చంద్ర శేఖర్, ఎల్.ఎస్.ఎస్.శాస్త్రి ,రాఘవరావులు పాల్గొన్నారు.

# వామపక్షాల బంద్‌కు ఆంధ్ర చైతన్య పార్టీ మద్ధతు

భీమునిపట్నం: బడ్జెట్ లో మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వ చర్యకు నిరసనగా వామపక్షాల బంద్‌కు ఆంధ్ర చైతన్య పార్టీ రాష్ట్ర అద్యక్షుడు కంటుభుక్త రామా నాయుడు అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఏ మాత్రం నిధులు కేటాయించ లేదని విభజన సమయంలో ఇచ్చిన హామీలు తుంగ లోనికి తొక్కి, రాష్ట్రం విడిపోయినప్పుడు ఇచ్చిన గాలికి వదిలారన్నారు. పది వామపక్షాల పార్టీల పిలుపు మేరకు బందు చేపడుతున్నామని అన్నారు.

# నేడు జరిగే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

విశాఖపట్నం : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికి, ఉత్తరాంధ్రాకి జరిగిన తీవ్ర అన్యాయాన్ని నిరశిస్తూ 8 వామపక్ష పార్టీలు ఈనెల 8న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సిఐటియు, ఎఐటియుసి ఆటోరిక్షా కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ విశాఖకు రైల్వేజోన్ ప్రకటించకుండా విశాఖకు బిజెపి తీవ్ర హానీ చేసింది. పెట్రోల్, డీజిల్ ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. విభజనచట్టంలో రైల్వేజోన్ హామీ ఉంది. గత ఎన్నికల్లో బిజెపి, తెలుగుదేశం పార్టీలు విశాఖకు రైల్వేజోన్ ఇస్తామని వాగ్ధానం చేశాయి. ఉద్యోగులకు ఆదాయపు పన్ను పరిమితి పెంచలేదు. ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రయివేటీకరణకు పూనుకుంది. ప్రభుత్వరంగంలో 80వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు ఉపసంహారణకు పూనుకుంది.

ఇది దేశద్రోహ నిర్ణయం. ఈ చివరి బడ్జెట్‌లోనైనా రైల్వేజోన్ ప్రకటించకపోవడం బిజెపి ఆంధ్రరాష్ట్రం యెడల వివక్షత చూపుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. ఉత్తరాంధ్రాకి ప్రత్యేక ప్యాకేజికి నిధులు కేటాయించలేదు. డిసిఐ అమ్మకానికి పెట్టారు. ఈ బడ్జెట్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ 10శాతం వాటాలు అమ్మాలని నిర్ణయించారు. రాష్ట్ర బడ్జెట్‌లోటు భర్తీకి, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదు, రాష్ట్రంలో ప్రారంభించిన విద్యా సంస్థలకు ఏ మాత్రం చాలని నామమాత్రమే నిధులు ఇచ్చారు.

ఈ సమావేశానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, విశాఖ ఆటోరిక్షా కార్మికసంఘం(సిఐటియు) ప్రధానకార్యదర్శి డి.అప్పలరాజు, అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, ఎఐటియుసి నాయకులు పడాల గోవింద, ఎస్.కె.రెహ్మాన్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి అన్ని స్టాండ్‌ల నుండి నాయకులు, 100మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ముగ్గురు మిలీషియా సభ్యులు లొంగుబాటు

### నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హఫీజ్



లొంగిపోయిన మిలీషియా సభ్యులు

నర్సీపట్నం : గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులు నేడు నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఎదుట లొంగిపోయారు. బుధవారం ఏఎస్పీ మాట్లాడుతూ. గెమ్మెలి లింగు, కొర్రా బంగార్రాజు, గెమ్మెలి శివయ్య 2013 నుంచి గాలికొండ మావోయిస్టు దళానికి మిలీషియా సభ్యులుగా పనిచేశారని ఏఎస్పీ తెలిపారు. మావోయిస్టు కార్యకలాపాలతో విసుగుచెంది వారి పనులకు విభేదించి వారు చంపేస్తారని భయంతో ఈ ముగ్గురు లొంగిపోయారన్నారు. ఈ విషయంలో కొయ్యూరు సీఐ ఉదయభాస్కర్ ఎస్సై డి. శ్రీనివాస్ ఎంతో చాకచక్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. మావోయిస్టులు లకు సహకరిస్తున్న మిలీషియా సభ్యులు లంగిపోవాలని వారిపై ఎటువంటి వేధింపులు గాని, కేసులు గానీ ఉండవని అంతేకాక ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఏఎస్పీ ఆరిఫ్ హఫీజ్ చెప్పారు. లొంగిపోవాలని కునేవారు నేరుగా పోలీస్ స్టేషన్లలో గాని లేదా తమకు నమ్మకమున్న వాటితో గాని లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## వివాహిత మృతి కేసులో భర్త అరెస్టు

కొయ్యూరు : మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన బోళ్ల సత్యవేణి(44) అనే వివాహిత అనుమానస్పద మృతి కేసులో భర్త బోళ్ల సత్యనారాయణను అరెస్టు చేసినట్లు కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. రాజేంద్రపాలెంలో జనవరి 25న సత్యవేణి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన విషయం విధితమే. తల్లి మరణంపై చిన్న కుమార్తె శ్రీలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు ఇన్‌చార్జ్ ఎస్సై డి.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

పోలీసులు దర్యాప్తులో సత్యవేణి భర్త నేరం అంగీకరించడంతో హత్య కేసుగా మార్చి నిందితుడిని అరెస్టు చేశామన్నారు.

## నర్సీపట్నం ఏఎస్పీ ఆరిఫ్ హఫీజ్



పోలీసులకు అధునాతన కెమెరాలు

నర్సీపట్నం : పోలీసులు సమర్ధవంతంగా బందోబస్తు నిర్వహించేందుకు వారి విధి నిర్వహణలో పారదర్శకత, ఉండేందుకు వీలుగా అధునాతన రికార్డింగ్ కెమెరాలు సరఫరా చేసినట్లు డీఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. బుధవారం ఆయన సగరు కెమెరాలను మీడియాకు చూపించారు. ప్రతి సర్కిల్ నుండి ఒక సభ్యుని స్పెక్టర్ కు వీటి నిర్వహణపై శిక్షణ ఇచ్చారని వారు ఇతరులకు ఎస్సైలకు సెక్షన్ ఇస్తారని చెప్పారు. పోలీసులు విధినిర్వహణలో ఇవి ఎంతగానో సహకరిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా శర్మ

రోలుగుంట : జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులైన వారికి బోధన, హైస్కూల్ నిర్వహణ, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చే కార్యక్రమం విద్యాశాఖ చేపట్టింది.

దీనిలో జిల్లా విద్యాశాఖాధికారి నుంచి అందిన ఉత్తర్వుల మేరకు స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జి.అప్పారావు ఈ శిక్షణకు వెళ్లారు. ఆయన శిక్షణ నుంచి వచ్చే వరకూ ఇక్కడ సోషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్‌విఎస్ఆర్.శర్మకు ఇన్‌ఛార్జి హెచ్‌ఎంగా బాధ్యతలు అప్పగించారు.

## కిచెన్ గార్డెన్‌ల పెంచేందుకు స్థలాల పరిశీలన



గొలుగొండ : గొలుగొండ మండలంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ పెంచేందుకు వీలుగా మండల తహసీల్దార్, ఎంపిడిఒ, సర్వేయర్, ఎన్ఆర్ఇజిఎస్,తో పాటు ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ, ఏసిడిపిఒ జివి.రమణి, సూపర్‌వైజర్ ఐ.సత్యవతి తదితరులు మండలంలో పర్యటించారు. వివిధ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని వాటిని కేటాయించేందుకు పరిశీలన చేశారు. దీని వల్ల త్వరలో అంగన్వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని వాటికి కేటాయించేందుకు పరిశీలన చేశారు. దీని వల్ల స్వయంగా అంగన్వాడీలకు కాయకూరలు పండించుకునే అవకాశం ఉందని సిడిపిఒ శ్రీకళ తెలిపారు.

జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయింపునకై

## ఏపీడబ్ల్యూజేఎఫ్ శాంతియుత నిరసన




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అక్రిడేషన్ జర్నలిస్టులందరికీ త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ బుధవారం కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన, మౌనదీక్షను చేపట్టాయి. దీక్ష అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కార్యరూపం దాల్చేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో హౌసింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడేషన్ జర్నలిస్టులు, వర్కింగ్ జర్నలిస్టులకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయింపులో జాప్యం కూడదన్నారు. జర్నలిస్టులకు పీఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఇళ్ల విషయమై తక్షణం నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు పి.నారాయణ్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులకు సీఎం ఇచ్చిన హామీ మేరకు త్రిబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అటాక్స్ కమిటీలను వెంటనే నిర్మించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, బస్ పాస్‌లు, రైల్ పాస్‌లు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల జీవన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని, పదవీ విరమణ చేసిన ప్రతీ జర్నలిస్టుకు 3 నుండి 5వేల రూపాయల వరకు పెన్షన్ చెల్లించాలని, ఈ స్కీమ్ పలు రాష్ట్రాల్లో అమల్లో ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రోత్సాహకాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యదర్శి ఎస్.దుర్గారావు, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, ఎ.సాంబశివరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు సునీల్, దాడి రవికుమార్, జాయింట్ సెక్రటరీలు అనూరాధ, ఎం.ఎ.ఎన్.పాత్రుడు, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఇజ్రాయిల్ బాపూజీ, శివప్రసాద్, మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు చింతా ప్రభాకరరావు, టి.బంటయ్య, మెట్రో రమేష్, గయాజ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఆనంద్, సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్, ఫోటో గ్రాఫర్ల అసోసియేషన్, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్, కెమేరా మెన్ల అసోసియేషన్ వెబ్ ఛానళ్ల అసోసియేషన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## కుష్టు రహిత నివారణకై ప్రతిజ్ఞ

### వేములపూడి పిహెచ్‌సి డాక్టర్ విజయకుమారి

నర్సీపట్నం : కుష్టు రహిత నివారణకై అందరూ కృషి చేయాలని వేములపూడి పిహెచ్‌సి డాక్టర్ పల్నాటి విజయకుమారి సూచించారు. ఆమె ఆదేశాల మేరకు మెట్టపాలెం ఎంపియుపి పాఠశాలలో ఏఎన్ఎం కె.సత్యవతి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కె.సత్యవతి, హెచ్ఎం ఎల్.యర్రాపాత్రుడు, హెచ్‌వి.గంగ, హెచ్‌ఇ సత్యవతి, సూపర్‌వైజర్ దానియేలు, చర్మంపై స్పర్శలేని మచ్చలుంటే గమనించి సమాచారం ఇస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

## సింహాచలం గోశాలను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ మన్మోహన్ సింగ్

సింహచలం : శ్రీవరహాలక్ష్మి నరసింహ స్వామి వారి కృష్ణాపురం గోశాలను ప్రిన్సిపల్ సెక్రటరీ మన్మోహన్ సింగ్ నేడు సందర్శించారు గోశాలలోని సోలార్ ప్లాంటును ధ్యానమంది రమును సందర్శించారు మరియు దేవస్థాన పూల తోట సేంద్రియ ఎరువులతో పండిస్తున్న కూరగాయల తోటలను మరియు గోవుల షెడ్లను పరిశీలించి గోవులను సందర్శించారు సేంద్రియ కంపోస్ట్ ను పరిశీలించారు . అనంతరం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ తో సమావేశమై గోశాలను ఇంకా అభివృద్ధి చేసి గోవుల సంఖ్య పెంచమన్నారు ధ్యానమందిరం ఆక్టివిటీస్ ఇంకా పెంచమన్నరు ప్రకృతి వ్యవసాయం సాగు విస్తీర్ణం పెంచమన్నారు అలాగె గోశాలలో అన్ని రకములుగా పెద్దఎత్తున అభివృద్ధి చేయమన్నారు

దానికి తగు సూచనలు చేశారు అనంతరం మాస్టర్ ప్లాన్ పరిశీలించారు మాస్టర్ ప్లాన్ 90 శాతం ఖాయం చేయడం జరిగిందని మిగిలిన దానికి చిన్న చిన్న సూచనలూ చేశారు కొండపైన చుట్టూ కళ్యాణమండపాలు ,డార్ మాటరీలు ఏర్పాటుచేయాలని ఇంకా భక్తులకు కావాల్సిన సదుపాయాలపై పలు సలహాలు సూచనల చేశారు.

ఈ మాస్టర్ ప్లాన్ను 15 రోజులలో ఫైనల్ చేస్తామని ఈ ఓ చంద్రమోహన్ గారు తెలిపారు ఈ కార్యక్రమంలో డి ఈ మల్లేశ్వరరావు ,ఈ ఈ కోటేశ్వరరావు ,ఏ ఈ ఓ కృష్ణమాచార్యులు సూపెర్డెంట్ రమణమూర్తి మరియు హరిరాజు పాల్గొన్నారు.

## దక్షిణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

### రూ.1.9కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: విశాఖ దక్షిణ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. 31వవార్డు, చాకలి వీధి, రైల్వే న్యూకాలనీ తదితర ప్రాంతాల్లో రూ.1.9 కోట్లతో చేపడుతున్న రోడ్లు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. దక్షిణంలో యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని వివరించారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నున్న నాగేంద్ర, పిళ్లా నాగేశ్వరరావు, రమణారావు, అప్పారావు, రామకృష్ణ, త్రివేణీవర్మ, గురుగోవింద్‌సింగ్, శ్రీ వేణి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు ప్రారంభం

కొయ్యూరు : మారుమూల గ్రామాలైన లూసం, బలభద్రం, సాకులపాలెం, చౌడుపల్లి, ముకుడుపల్లి గ్రామాలకు 17 కిలో మీటర్ల రహదారి పనులు ప్రారంభించారు.

టీడీపీ ప్రభుత్వ 10కోట్లతో పిఎంజివై నిధులతో ఈ పనులను బుధవారం ప్రారంభించంతో గిరిజనలు ఆనందంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎస్టీసెల్ నాయకులు ఎంవివి.ప్రసాద్ పాల్గని రోడ్డు నిర్మాణంతో గిరిజనుల కష్టాలు తీరుతాయన్నారు. దీని నిర్మాణం సక్రమంగా జరిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, ఎంపిటిసి రామారావు, శివరామరాజు, మర్రివాడ సర్పంచ్ తాతారావు, మర్రివాడ, బూదరాళ్ల మాజీ సర్పంచ్‌లు చిన్నారావు, చందర్రావుతో పాటు ఐదు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

### పార్లమెంటులో వెనక్కి తగ్గొద్దు

### సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: రాష్ట్రానికి న్యాయం చేసే అంశంపై కేంద్రం నుంచి స్పష్టత రాకుంటే రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని ధన్యవాదాలు తెలిపే సమయంలోనూ నిరసనకు వెనక్కి తగ్గొద్దని పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సభ నుంచి సస్పెండ్ చేసినా వెనుకంజ వేయకుండా పోరాటం కొనసాగించాలని దిశానిర్ధేశం చేశారు.

పార్లమెంటులో ఎంపీల ఆందోళనపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ సమస్యలను జాతీయ స్థాయి అజెండాగా మార్చామని, ఏపీకి జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం చేశామన్నారు. దీనిని హేతుబద్ధంగా ముందుకు తీసుకెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను సాధించాలని పిలుపునిచ్చారు.

ప్రజా ప్రయోజనాలే మనకు ముఖ్యమని, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పోరాటం కొనసాగించాలన్నారు. విభజన సమయంలో ఆరు నెలలు పార్లమెంటులో పోరాటం చేసిన పరిణామాలను గుర్తు చేసిన చంద్రబాబు...., తక్కువమంది ఎంపీలతోనే అప్పుడు సభను స్తంభింపచేసి అన్యాయాన్ని ప్రతిఘటించామన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై చర్చించాలని, విభజన సమస్యలపై సభలో రెండు గంటలు ప్రత్యేక చర్చకు పట్టుబట్టాలని సూచించారు.

ఐదు కోట్ల మందికి అన్యాయం జరిగితే ఆ మాత్రం సమయం ఇవ్వలేరా? అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇది రెండు ప్రభుత్వాల మధ్య సమస్యని.. బంద్ చేస్తే జనజీవనానికి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పార్లమెంటులో పోరాడాల్సిన సమస్యను వీధి పోరాటాల సమస్య చేయవద్దని హితవు పలికారు. పార్లమెంటులో తెదేపా ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేసి మల్లికార్జున ఖర్గే.. ఏపీకి జరిగిన అన్యాయంపై ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సభలో కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు.

లాలూచీ రాజకీయాల్లో వైకాపాది మొదటి స్థానమని విమర్శించారు. కేసుల మాఫీ కోసమే వారు కేంద్రంతో లాలూచీ పడాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.



# కోహ్లీ విజృంభణ.. దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యం




కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మూడో వన్డేల్లో కెప్టెన్ విరాట్ కోహ్లీ (160), ఓపెనర్ ధావన్(73)లు విజృంభించడంతో భారత్, ఆతిథ్య జట్టుకు 304 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్ధేశించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేపట్టిన భారత్‌కు రోహిత్ డకౌటవ్వడంతో ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతరం క్రీజులోకి వచ్చిన కోహ్లీ, ధావన్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. ఈ తరుణంలో వేగంగా ఆడిన ధావన్ 42 బంతుల్లో 9 ఫోర్లతో కెరీర్‌లో 25వ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హాఫ్ సెంచరీ అనంతరం వేగం పెంచిన ధావన్ సఫారీ కెప్టెన్ మార్క్‌రమ్ అద్భుత క్యాచ్‌కు వెనుదిరిగాడు. దీంతో రెండో వికెట్‌కు నమోదైన 140 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రహానే(11) విఫలమయ్యాడు. తొలి వన్డేలో అర్ధ సెంచరీతో ఆకట్టుకున్న రహానే ఈ మ్యాచ్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు.

**మిడిలార్డర్ విఫలం..**

తొలి రెండు వన్డేల్లో అంతగా బ్యాటింగ్ అవకాశం రాని మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ ఈ మ్యాచ్‌లో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాండ్యా(14), ధోని(10), జాదవ్(1)లు దారుణంగా విఫలమయ్యారు.

# ఈ బడ్జెట్ మాకేమిచ్చింది?

## లోటు బడ్జెట్ కష్టాలు తీర్చండి -- ఏపీని కేంద్రం ఆదుకోవాల్సిందే

## వినూత్న రీతిలో ఎమ్మెల్యే వాసుపల్లి నిరసన




విశాఖపట్నం: ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిరసన వ్యక్తంచేశారు. బుధవారం జివిఎంసి కార్యాలయం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఏపీని ప్రత్యేక నిధులిచ్చి కేంద్రం ఆదుకోవాలని, లేదంటే రాష్ట్రాభివృద్ధికి నిధులైన విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ మాకేమిచ్చింది అంటూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో క్వొశ్చెన్ మార్క్ ధరించిన ప్లకార్డులతో నిరసన తెలిపారు. 2014 చట్ట సభల సాక్షిగా అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని ముక్కలు చేశారని వాపోయారు. రాష్ట్ర ప్రజలను అఘాదంలోకి నెట్టారని వాపోయారు. విభజన అనంతరం రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆదుకుంటామని అన్న ఎన్డీయే ప్రభుత్వం ఆదుకోలేదు సరికదా బడ్జెట్ తీవ్ర అన్యాయం చేశారని, చంద్రబాబు ఎన్నోసార్లు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసినా ఫలితం శూన్యమయ్యిందని అన్నారు. ఈ ఆవేదనతోనే వినూత్న నిరసన చేపడుతున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కేంద్ర విధానాలపై విరుచుకుపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో బాపూ ఆనంద్, సోమినాయుడు, గణేష్, రాంబాబు, కర్రి ధనలక్ష్మి, రాజు, శ్రీను శంకర్, బాలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి రెండవ వారంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 బృందం పరిశీలన



విశాఖపట్నం: స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పరిశీలన బృందం ఫిబ్రవరి రెండవ వారంలో నగరంలో పర్యటించి పరిశీలిస్తుందని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, జోనల్ కమిషనర్లు, ఎయుకు మెన్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డైరెక్ట్ అబ్జర్వేషన్‌లో భాగంగా రెసిడెన్షియల్ ప్రాంతాలు, పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లు, కమర్షియల్ ఏరియాలు, వెజ్, ఫ్రూట్, మీట్, ఫిష్ మార్కెట్లు, రైల్వేస్టేషన్, బస్ స్టేషన్, ఇండిపెండెంట్ వెరిఫికేషన్‌కు వస్తున్నందున అన్ని ప్రాంతాలు, స్థలాలలో స్వచ్ఛతను నిబంధనల మేరకు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్‌లో విశాఖ 3వ స్థానంలో ఉన్నందున మొదటి రెండు స్థానాలు లక్ష్యం కావాలని కోరారు. తొలుత భాగస్వామ్య సదస్సు సందర్భంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ఏర్పాట్లలో లోపం లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఏడసి (నెన్), జి.సి.సి.ఎస్. మూర్తి, చీఫ్ ఇంజినీరు ఎన్.దుర్గాప్రసాద్, సిఎంఓహెచ్ డా॥ హేమంత్, అందరు ఎస్ఇలు ఇఇలు, జోన్ కమిషనర్లు, ఎఎంఓహెచ్‌లు పాల్గొన్నారు.

# క్రీడలలో యువత రాణించాలి

## కరాటే టోర్నమెంట్‌లో పతకాల పరంపర .. శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




విశాఖపట్నం : నేటి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య, క్రీడలు ఎంతో అవసరమని యన్ఎడి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వై. అశిబాబు పేర్కొన్నారు. బుధవారం కరాటే విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను సత్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరమని అన్నారు. వత్తిడి లేని విద్య, వ్యక్తిగత క్రమశిక్షణ అవసరమన్నారు. ఈ నెల 2 నుండి 4వ తేదీ వరకు స్థానిక పోర్ట్ ఇండోర్ స్టేడియం నందు షిటోరియో సికోకాయ్ కరాటే సంస్థ వారు నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2018నందు ఎన్ఎడి శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని, తొమ్మిది ఆపై సంవత్సరముల వయస్సు గల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో భారతదేశం, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్ మొదలగు దేశాలలో అభ్యర్థులు పాల్గొన్నారని అన్నారు. ఇందులో తమ పాఠశాల విదార్థులైన ఎన్. సోమశేఖర రావు (6వ తరగతి, మొదటిస్థానం, బంగారు పతకం, ప్రశంసాపత్రం), బి భార్గవి (8వ తరగతి, తృతీయ స్థానం, రజత పతకం, ప్రశంసాపత్రం), వి. సాయి శ్రీనివాస్ (9వ తరగతి, తృతీయ స్థానం, రజత పతకం, ప్రశంసాపత్రం) కైవశం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శంకర్‌ను ఆయన అభినందించారు. విజేతలను సంస్థ అధినేత సీమ, చరణ్, ఉత్తరాంధ్ర శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం ఎం.వి. సురేష్ తదితరులు అభినందించారు.

# సీఏబీఐను గుర్తించాలి

## వారికీ పింఛను పథకం వర్తింపజేయాలి

## బీసీసీఐకి సచిన్ లేఖ



ముంబయి: భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ సందర్భంగా భారత అంధుల క్రికెట్ అసోసియేషన్ (సీఏబీఐ)ను బీసీసీఐ గుర్తించాలని, బోర్డు పెన్షన్ పథకం కిందకు ఆటగాళ్లను తీసుకురావాలని కోరాడు. ఈ ఏడాది జనవరిలో జరిగిన అంధుల ప్రపంచకప్ టోర్నీలో భారత ఆటగాళ్లు సత్తా చాటిన విషయం తెలిసిందే. ఫైనల్లో పాక్‌ను చిత్తు చేసి భారత్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అనంతరం భారత్ చేరుకున్న ఆటగాళ్లను అటు ప్రభుత్వం, ఇటు బీసీసీఐ గుర్తించిందే లేదు.

ప్రపంచకప్ గెలిచి వచ్చిన ఆటగాళ్లకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని, ఉద్యోగాలు ఇప్పించాలని అప్పుడే పలువురు ఆటగాళ్లు కోరారు. అలాగే సీఏబీఐను బీసీసీఐ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఇదే విషయంపై సచిన్ బీసీసీఐ పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్‌కి లేఖ రాశాడు. సీఏబీఐను బీసీసీఐ పరిధిలోకి తీసుకోండి.

ట్రోఫీ అందుకున్న ఆటగాళ్లకు బీసీసీఐ పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలి'' అని కోరుకుంటున్నట్లు సచిన్ లేఖలో పేర్కొన్నాడు. సచిన్ లేఖకు బీసీసీఐ నిర్వాహకులు ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం.

# ఆస్ట్రేలియా 'వర్సిటీల సమాఖ్య గీతం సందర్శన



సాగర్‌నగర్: ఆస్ట్రేలియాలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలకు చెందిన న్యూ సౌత్ వేల్స్ అధికారిక బృందం సభ్యులు బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. న్యూ సౌత్ వేల్స్ భారతీయ వ్యవహారాల డైరక్టర్ అమిత్ దాస్ గుప్తా, ఆస్ట్రేలియా మాజీ మంత్రి ఆండ్రూ రోబ్ తదితరులు గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద్ రావు, ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,అతర్జాతీయ వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లు యథాతథం

ముంబై : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీ రివ్యూను ప్రకటించింది. ఆర్‌బీఐ చేపట్టిన త్రైమాసిక సమీక్షలో అంచనాలకు అనుగుణంగానే కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. రెపోను 6.0 శాతంగా, రివర్స్ రెపోను 5.75 శాతంగానే ఉంచుతున్నట్టు తెలిపింది. ఆరుగురు మానిటరీ పాలసీ సభ్యుల్లో అయిదుగురు యథాతథానికి ఓటు వేసినట్టు తెలుస్తోంది. దీంతో నిఫ్టీ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లలో పాజిటివ్ ధోరణి కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఖరి పరపతివిధాన సమీక్ష ఇది.

## లాభాలతో మొదలై..

# నష్టాల్లోకి జారుకుని..



ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం లాభనష్టాల్లో వూగిసలాడాయి. మంగళవారం నాటి తీవ్ర కల్లోలం నుంచి తేరుకున్నాయిలే అనుకునేలోపే మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఆర్‌బీఐ విధాన సమీక్ష నేపథ్యంలో మదుపర్ల అప్రమత్తతో సూచీలు నేడు కూడా ఒడుదొడుకులను ఎదుర్కొన్నాయి. ఫలితంగా లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించినప్పటికీ.. నష్టాలతో ముగిశాయి.

మంగళవారం నాటి పతనం నుంచి అమెరికా మార్కెట్లు నేడు కోలుకున్నాయి. ఈ సానుకూల ప్రభావంతో దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభంతో కదలాడింది. అయితే ఆ జోరు ఎంతోసేపు కొనసాగలేదు. ఆర్‌బీఐ విధాన సమీక్ష నేపథ్యంలో మదుపర్లు ఆచితూచి అడుగేశారు. దీంతో చాలా సేపటి వరకు ఒడుదొడుకులను ఎదుర్కొన్న సూచీలు చివరి గంటలో నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 113 పాయింట్ల నష్టంతో 34,083 వద్ద, నిఫ్టీ 21 పాయింట్లు కోల్పోయి 10,477 వద్ద స్థిరపడ్డాయి.

జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలో హిందుస్థాన్ పెట్రోలియం, అరబిందో ఫార్మా, భారత్ పెట్రోలియం, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా షేర్లు లాభపడగా.. అంబుజా సిమెంట్, వేదాంతా లిమిటెడ్, ఎయిర్‌టెల్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యస్ బ్యాంక్ తదితర షేర్లు నష్టపోయాయి.




భారత ప్రభుత్వం
మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
11వ అంతస్తు, పండిట్ దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్డు, న్యూఢిల్లీ.

"నయా మంజిల్"

నెం. 14-8/2017-ఎన్‌ఎమ్
ప్రాజెక్టు నెం. పి # 156363 తేది: 08 ఫిబ్రవరి, 2018

నయా మంజిల్ - మైనారిటీల విద్య మరియు వృత్తి నైపుణ్య శిక్షణ ప్రాజెక్టు కొరకు ఒక వెబ్ ఆధారిత సమగ్ర మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎమ్ఐఎస్) రూపకల్పన, అభివృద్ధి మరియు అమలు కొరకు
ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానము

నయా మంజిలన అనేది మైనారిటీ వర్గాలకు చెందిన పాఠశాల విద్యను మధ్యలో వదిలేసిన వారి కొరకు ఉద్దేశించిన ఒక విద్య, వృత్తి నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి కల్పన పథకము మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓఎమ్ఎ) ప్రపంచ బ్యాంకు నిధుల ద్వారా దేశ వ్యాప్తంగా దీనిని అమలు పరుస్తుంది.

నయా మంజిల్ యొక్క లక్ష్యాలు సాధించేందుకు ఎమ్ఓఎమ్ఎ నయా మంజిల్ - మైనారిటీల విద్య మరియు వృత్తి నైపుణ్య శిక్షణ ప్రాజెక్టు కొరకు ఒక వెబ్ ఆధారిత సమగ్ర మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎమ్ఐఎస్) రూపకల్పన, అభివృద్ధి మరియు అమలు కొరకు బయటి ఏజెన్సీను అద్దెకు తీసుకునేందుకు యోచిస్తున్నారు. ఆసక్తి వ్యక్తీకరణల (ఇఓఐ) ఎంపికలో భాగంగా ఏజెన్సీల షార్ట్ లిస్ట్ చేయుట ఆపై ఒక ఏజెన్సీను నయా మంజిల్ ప్రాజెక్టు క్రింది కార్యక్రమాలకై ఎమ్ఐఎస్‌ను రూపొందించేందుకు ఎంపిక చేయబడును.

నయా మంజిలన యొక్క లక్ష్యానికి మద్దతు అందించేందుకు అరహత గల ఏజెన్సీల నుంచి ఇఓఐలను **28 ఫిబ్రవరి, 2018న సాయంత్రం 5.00 గం.లోపు** ఎమ్ఓఎమ్ఎ కోరుచున్నది. ఆసక్తి గల సంస్థలు మరింత సమాచారారమును మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్: www.minorityaffairs.gov.in లో పొందగలరు. (దీని సమకూర్పు కొరకు సంబంధించిన అన్ని అప్‌డేట్‌లు వెబ్‌సైట్‌లు మాత్రమే లభించును.)

సం/-
డైరక్టర్
మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

సాయం మాది - గమ్యం మీది
davp 27101/11/0056/1718



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com